సంపుటి : 9
సంచిక : 280
శుక్రవారం
03 జూలై 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

# విశ్వవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE

విశ్వవాయిస్
వార్తా ప్రపంచం ఇప్పుడు మీ చేతుల్లో!
ఈ-పేపర్ కోసం వెంటనే స్కాన్ చేయండి!
వెంటనే స్కాన్ చేయండి!
Contact For Ads:
7579339999

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో

## ఘోర మోసం

నకిలీ వీసాలతో 20 మంది మహిళల అరెస్ట్




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (శంషాబాద్)లో భారీ మోసం వెలుగుచూసింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలు నకిలీ వీసాలతో విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తూ ఇమ్మిగ్రేషన్ అధికారులకు చిక్కారు.

**అసలేం జరిగిందంటే..?**

తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలు ఉపాధి నిమిత్తం మస్కట్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మిగతా .. 2లో..

వైసీపీ చేతిలో కాపులు

## మోసపోవద్దు

ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైసీపీ కాపు సామాజిక వర్గాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసమే వాడుకుంటోందని, వారికి సరైన గౌరవం ఇవ్వడం లేదని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ విషయంలో కాపు సోదరులు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం రాజమండ్రిలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీలో కాపు నేతలకు తీవ్ర అవమానం జరుగుతోందని, మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణను సైతం పక్కనపెట్టారని మిగతా .. 2లో..

నేను చదివిన ఆర్థిక శాస్త్రం కంటే

# సమాజమే ఎక్కువ నేర్పింది



- ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ కెపాసిటీ బిల్డింగ్‌పై తిరుపతిలో వర్క్‌షాప్
- ప్రజల జీవితాల్లో మార్పే అభివృద్ధికి అసలైన కొలమానం అని చంద్రబాబు స్పష్టీకరణ
- అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటన
- ఏపీ ప్రభుత్వ విధానాలను ప్రశంసించిన కేంద్ర ఆర్థిక సలహాదారులు
- నిరంతరం పనిచేయాలి, సంతృప్తి చెందితే అక్కడే ఆగిపోతామన్న సీఎం చంద్రబాబు

**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తాను ఆర్థిక శాస్త్రం చదివినప్పటికీ, పుస్తకాల కంటే సమాజం, ప్రజల నుంచే ఎక్కువ నేర్చుకున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్థిక వృద్ధి గణాంకాలు పెరగడం మాత్రమే కాకుండా, ఆ వృద్ధి పేదల జీవితాల్లో ఎంత మార్పు తీసుకొస్తోందన్నదే ప్రభుత్వానికి అసలైన కొలమానమని స్పష్టం చేశారు. డేటా ఆధారిత పాలన, సమర్థవంతమైన పరిపాలన ద్వారానే రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలమని ఆయన పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న 'ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ కెపాసిటీ బిల్డింగ్' రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**పేదల జీవితాల్లో మార్పు కోసమే పాలన**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జీఎస్‌డీపీ, మిగతా .. 2లో..

ఏపీకి నేను

# మేనమామను

మేనమామ ఎప్పుడూ ఉత్త చేతులతో రాడు
కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు తాను మేనమామ లాంటి వాడినని, మేనమామ ఎప్పుడూ ఖాళీ చేతులతో రాడని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. తనను మధ్యప్రదేశ్‌లో ప్రజలంతా ఆప్యాయంగా 'మామాజీ' అని పిలుస్తారని, ఇప్పుడు ఏపీ ప్రజలకు కూడా తాను మేనమామనే అయ్యానని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి వరాల జల్లు కురిపిస్తూ, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద 74,212 పక్కా ఇళ్లు, గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.422 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేశారు. తిరుపతి జిల్లా రైల్వేకోడూరులో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం 'వికసిత్ భారత్ గ్యారెంటీ మిగతా .. 2లో..

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పవన్

తిరుపతి జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్
వేదపండితుల ఆశీర్వచనం, తీర్థప్రసాదాల అందజేత



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం సాయంత్రం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుపతి జిల్లాలో జరిగిన అధికారిక పర్యటనను ముగించుకున్న అనంతరం ఆయన తిరుమలకు చేరుకుని మొక్కులు చెల్లించుకుని, శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముక్కావారిపల్లెలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్' (వీబీ-జీ-రామ్-జీ) పథకం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమం మిగతా .. 2లో..

ప్రకాష్ రాజ్‌ను ఇండస్ట్రీ నుంచి

## బహిష్కరించాలి

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నటుడు ప్రకాష్‌రాజ్‌ను సినీ పరిశ్రమ నుంచి బహిష్కరించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మిగతా .. 2లో..

క్రాంతి కుమార్ కుటుంబానికి

## అండగా ఉంటాం

పోలీసు వేధింపుల వల్లే క్రాంతి మృతి చెందాడని ఆరోపణ
బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడతామని హామీ
వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు క్రాంతి కుమార్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ గురువారం పరామర్శించారు. క్రాంతి కుమార్ భార్య, పిల్లలు, తండ్రిని ఓదార్చిన జగన్, వారికి న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా నిలిచి పోరాడుతుందని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్.. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందనడానికి క్రాంతి కుమార్ మిగతా .. 2లో..

అనంతపురంలో

## నకిలీ నోట్ల ముద్రణ

ఇద్దరి అరెస్టు



**కమలానగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** అనంతపురం నగరంలో నకిలీ నోట్ల ముద్రణ కలకలం సృష్టించింది. నకిలీ నోట్లను ముద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులను విజయవాడ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి శారదా నగర్‌లోని ఓ ఇంట్లో రాజు, సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ నోట్లను ముద్రిస్తుండగా పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అనంతపురం చేరుకున్న విజయవాడ పోలీసులు ఇద్దరు నిందితులను మిగతా .. 2లో..

మూసీ ప్రాజెక్టు మొదటి దశకు

## తెలంగాణ క్యాబినెట్ ఆమోదం



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం

## ఇస్రోకు బాంబు బెదిరింపు మెయిల్




**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు బాంబు బెదిరింపు వచ్చింది. బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి గురువారం ఈ బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఇస్రో సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. బాంబు స్క్వాడ్‌తో హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకున్న పోలీసులు ఇస్రో ప్రాంగణంలో సిబ్బందిని ఖాళీ చేయించి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి పేలుడు పదార్థాలు మిగతా .. 2లో..

50 శాతం పట్టభద్రుల్లో

## నైపుణ్యాలు శూన్యం

- శ్రీసిటీ వర్సిటీ ప్రారంభోత్సవంలో శ్రీనిరాజు
- తిరుపతి జిల్లా శ్రీసిటీలో అంతర్జాతీయ యూనివర్సిటీ ప్రారంభం
- యువతలో నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడమే తమ లక్ష్యమన్న చైర్మన్ శ్రీనిరాజు
- సీఎం చంద్రబాబు నిర్దేశం మేరకే గ్యారంటీ ఉపాధి లక్ష్యంగా వర్సిటీ ఏర్పాటు
- విదేశీ వర్సిటీల తరహాలో వర్క్ స్టడీ మోడల్‌ను అమలు చేస్తున్నట్లు వెల్లడి




**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మన దేశంలో ఏటా కోటికి పైగా యువత డిగ్రీలు పూర్తి చేస్తున్నా, వారిలో 50 శాతానికి పైగా మందిలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదని శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నైపుణ్యాల కొరత కారణంగా 18-22 ఏళ్ల మధ్య వయసున్న యువత నుంచి ఉత్పాదకత కొరవడుతోందని ఆయన అన్నారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో ఏర్పాటు చేసిన శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (ఎస్ఐయూ) ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల్లో 95 శాతం మంది సరైన మార్గనిర్దేశం, సహకారం కోరుకుంటున్నారని శ్రీనిరాజు తెలిపారు. ఈ నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) పూడ్చేందుకే మిగతా .. 2లో..

అమలాపురం సబ్‌డివిజన్‌లో

## సెక్షన్-30 పోలీస్ యాక్ట్ అమలు

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్-30 పోలీస్ యాక్టు 2026 జూలై 1 నుంచి జూలై 31 వరకు అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఉత్తర్వులు అమలాపురం టౌన్, అల్లవరం, అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో అమల్లో ఉంటాయి. సెక్షన్-30 అమలులో ఉన్న కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి ఉండదు. అలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు అమలాపురం సబ్ డివిజన్ ఎస్‌డీపీవో (ఎస్‌డిపిఓ) కార్యాలయం నుంచి ముందస్తుగా అనుమతి పొందాల్సి ఉంటుంది. ప్రజలందరూ ఈ నిబంధనలను పాటించి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.




## ఆమె అందమైన నా చిట్టి చెల్లి : ప్రధాని మోదీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచిని ప్రధాని మోదీ సాదరంగా ఆహ్వానించారు. గురువారం ఇరువురు నేతలూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను తన అందమైన తన చిట్టి చెల్లెలుగా మోదీ అభివర్ణించారు. భారతదేశ వృద్ధి ప్రయాణంలో జపాన్ పాత్ర కీలకమని కొనియాడారు. ఆత్మీయంగా మోదీ పిలిచిన పిలుపుపై మిగతా .. 2లో..

## 'ఉగ్రవాది ఉగ్రవాదే'.. ఐరాస వేదికగా గళమెత్తిన భారత్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ఎలాంటి రాజీ లేదని ఐరాస వేదికగా భారత్ పునరుద్ఘాటించింది. ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని వెల్లడించింది. ప్రపంచ ఉగ్రవాద నిరోధక వ్యూహంపై ఐక్యరాజ్యసమితి తాజాగా జరిపిన సమీక్షలో భాగంగా భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. "ఉగ్రవాది ఉగ్రవాదే! ఉగ్రవాదాన్ని సమర్థించడానికి ఎలాంటి కారణాలు వెతకకుండా.. ఈ హంతక భావజాలాన్ని సమూలంగా నిర్మూలించడానికి మనమంతా మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# సమాజమే ఎక్కువ నేర్పింది

సీఏజీఆర్ వంటి ఆర్థిక సూచికలను విశ్లేషిస్తూనే, వాటి ఫలాలు ప్రజల జీవన ప్రమాణాలను ఎలా మెరుగుపరుస్తున్నాయో చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటీవలే గూడూరులో తాను పెన్షన్ పంపిణీ చేసిన తులశమ్మ, పద్మమ్మ కుటుంబాల స్థితిగతులను ఉదాహరణగా చూపుతూ, ప్రభుత్వ పథకాలు వారి జీవితాల్లో తెచ్చిన మార్పును సవివరంగా తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాల ద్వారా ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుంటున్నాయో వివరించారు.

**దార్శనికతతో ముందుకు..**

దేశంలోనే తొలిసారిగా విజన్-2020 రూపొందించినప్పుడు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నామని, కానీ భవిష్యత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి పనిచేశామని గుర్తు చేశారు. ఐటీ విప్లవం ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చి, సేవల రంగంలో అపార అవకాశాలు సృష్టిస్తుందని అప్పుడే విశ్వసించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కూడా దేశానికి ఒక విజన్ డాక్యుమెంట్ అవసరమని బలంగా నమ్మారని చెప్పారు. ప్రస్తుత యుగంలో డేటానే అసలైన సంపద అని, భవిష్యత్ మొత్తం డేటా ఆధారిత నిర్ణయాలపైనే నడుస్తుందని ఆయన పేర్కొన్నారు.

**టెక్నాలజీతో పారదర్శక పాలన**

ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందించడంతో పాటు, రాష్ట్రంలో సంపద సృష్టించేందుకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం కూడా అంతే కీలకమని చంద్రబాబు అన్నారు. అందుకే స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రభుత్వ శాఖలన్నింటి సమాచారాన్ని ఒకే వేదికపైకి తెచ్చేందుకు 'డేటా లేక్' రూపొందిస్తున్నామని, ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు హెల్త్ రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసే 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తున్నామని తెలిపారు. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు, సమాజం ద్వారా ఎదిగిన వారు తిరిగి సమాజానికి సేవ చేసేలా ప్రోత్సహించేందుకు 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు.

**అమరావతిలో క్వాంటం కంప్యూటర్**

అనంతరం సభికులతో జరిగిన ముఖాముఖిలో సీఎం మాట్లాడుతూ.. తాను త్వరగా సంతృప్తి చెందే వ్యక్తిని కాదని, సంతృప్తి చెందితే అక్కడితో ఆగిపోతామని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కొత్త విధానాలు, సాంకేతికతను అన్వేషిస్తూనే ఉండాలని సూచించారు. "దేశం నాకేమిచ్చిందని కాకుండా, దేశానికి మనమేం చేశామని ఆలోచించాలి" అని యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఒక కీలక ప్రకటన చేస్తూ, త్వరలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటర్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని, భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్లను తయారు చేసే సామర్థ్యాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఏపీ విధానాలపై నిపుణుల ప్రశంసలు**

ఈ వర్క్‌షాప్‌లో భాగంగా జరిగిన ప్యానెల్ చర్చను ముఖ్యమంత్రి సభికుల మధ్య కూర్చొని ఆసక్తిగా తిలకించారు. ఈ చర్చలో పాల్గొన్న కేంద్ర స్టాటస్టిక్స్, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ సౌరభ్ గార్గ్, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్, నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ ఆర్. బాలసుబ్రహ్మణ్యం, ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్ తదితరులు ఏపీ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. నియోజకవర్గాల వారీ విజన్ ప్లాన్, పీ4 కార్యక్రమం, గ్రామస్థాయిలో డేటా సేకరణ వంటివి దేశంలోనే వినూత్నమైనవని, వీటిని జాతీయ స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీకి నేను మేనమామను

ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ)ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి శివరాజ్ సింగ్ చౌహన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావడం చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి కోసం ఈ పథకం కింద రూ.7.5 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే 9 నెలల కాలానికి గాను ఈ పథకం కింద ఏపీకి రూ.7,700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సభలే తమకు అవసరమైన పనులను ఎంపిక చేసుకుని అమలు చేసే అధికారం ఈ పథకం కల్పిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా రైతుల కోసం మరో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని రైతుల నుంచి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 2,16,250 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని కేంద్రం కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కూడా ఆయన ముఖ్యమంత్రికి అందజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ఎట్టిపరిస్థితుల్లోనూ చేయి విడిచిపెట్టే ప్రసక్తే లేదని చౌహన్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఒక మొక్క నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేశ్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘోర మోసం

వారు ఒమన్ ఎయిర్‌వేస్ విమానంలో ప్రయాణించేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అయితే, ఎయిర్‌పోర్టులో ఇమ్మిగ్రేషన్ అధికారులు వారి పత్రాలను పరిశీలించగా, వారు తీసుకెళ్తున్న లివీసాలు నకిలీవనిలి తేలింది. నకిలీ వీసాలతో ప్రయాణించేందుకు ప్రయత్నించిన 20 మంది మహిళలను ఇమ్మిగ్రేషన్ అధికారులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల కోసం వారిని శంషాబాద్ ఔట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు.

**ఏజెంట్ చేతిలో మోసపోయాం: బాధితుల ఆవేదన**

ఉపాధి కోసం విదేశాలకు వెళ్దామనుకుంటే ఏజెంట్ తమను దారుణంగా మోసం చేశాడని బాధిత మహిళలు కన్నీరుమున్నీరవుతున్నారు. భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి, తమకు నకిలీ వీసాలు ఇచ్చి జీవితాలతో ఆడుకున్నాడని వారు వాపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, మహిళలను మోసం చేసిన సదరు ఏజెంట్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విదేశాలకు వెళ్లేవారు అధికారిక గుర్తింపు పొందిన ఏజెంట్ల ద్వారానే వెళ్లాలని, వీసాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## వైసీపీ చేతిలో కాపులు మోసపోవద్దు

విమర్శించారు. విజయసాయి రెడ్డి మద్దతుతో బొత్స మేనల్లుడు శ్రీనివాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కాపు రిజర్వేషన్ల విషయంలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరిని సోము వీర్రాజు తప్పుబట్టారు. సభలు, సమావేశాల పేరుతో కాపులను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మాత్రమే కాపులకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## అనంతపురంలో నకిలీ నోట్ల ముద్రణ

అదుపులోకి తీసుకున్నారు. అనంతపురానికి చెందిన ఈ ఇద్దరితో పాటు విజయవాడకు చెందిన మరికొందరు ముఠాగా ఏర్పడి నకిలీ నోట్లను ముద్రించి చలామణి చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల వద్ద నుంచి నోట్లను ముద్రించే యంత్రాలు, ల్యాప్‌టాప్, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ నోట్లను సైతం పోలీసులు సీజ్ చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన నిందితులను పోలీసులు విజయవాడకు తరలించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పవన్

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రారంభమైంది. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత తిరుమలకు చేరుకున్న పవన్ కల్యాణ్‌కు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. తిరుమల పర్యటనలో పవన్ వెంట తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ తదితరులు ఉన్నారు.

# పుట్టుక ఒక బిందువు... ప్రయాణం నీ చేతుల్లో!

మనిషి పుట్టడం అనేది ప్రకృతి కాలగర్భం నుండి జాలువారే ఒక అనిర్వచనీయమైన, అత్యంత అద్భుతమైన మహత్కార్యం. ఏ తల్లిదండ్రుల గర్భాన నవమాసాలు మోయబడాలో, ఏ పుణ్యనేలపై తొలి అడుగు వేయాలో, ఏ కులంలోనో, మతంలోనో లేక ఎలాంటి ఆర్థిక లోగిళ్లలో కళ్లు తెరవాలో ఈ సృష్టి పరిణామ క్రమంలో దేనినీ మనిషి స్వయంగా నిర్ణయించుకోలేడు. పుట్టుక అనేది ఒక యాదృచ్ఛికంగా సంభవించే ఆశ్చర్యకరమైన సంఘటన అని భౌతికవాదులు చెబితే, అది పూర్వ జన్మల సుకృత దుష్కృతాల విధి రాత అని ఆధ్యాత్మికవేత్తలు గట్టిగా నమ్ముతారు. కానీ, ఈ రెండు సిద్ధాంతాల వెనుక ఉన్న తార్కిక వైరుధ్యాలను పక్కనబెట్టి నిశితంగా పరిశీలిస్తే ఒక పరమసత్యం మాత్రం సుస్పష్టంగా సాక్షాత్కరిస్తుంది పుట్టుకపై మనకు ఎలాంటి అదుపూ లేదు. అయితే, ఆ ప్రయాణం మొదలైన తర్వాత, మన అచంచల ఆలోచనల ద్వారా జీవితమనే అసంపూర్ణ శిల్పాన్ని ఎలా అద్భుతంగా మలుచుకోవాలనేది మాత్రం అక్షరాలా మన చేతుల్లోనే ఉంది. ఇదే ఈ జీవన తత్వ వ్యాసానికి అసలైన మూలసూత్రం మరియు అంతఃసూత్రం.

సనాతన భారతీయ తత్వశాస్త్ర వైభవంలో ప్రారబ్ధం, పురుషార్థం అనే రెండు విలక్షణమైన, పరస్పర విరుద్ధమైన భావనలు అంతర్లీనంగా కనిపిస్తాయి. ప్రారబ్ధం అంటే గతకాలపు కర్మల ఫలితంగా మనకు ప్రాప్తించిన ప్రస్తుత జీవన పరిస్థితులు. పురుషార్థం అంటే మనిషి తన నిరంతర ఆత్మవిశ్వాసం, కఠోర శ్రమ ద్వారా సాధించే అద్వితీయ విజయం. పుట్టుక అనేది ప్రారబ్ధ కాలానికి చెందింది అయితే, జీవన గమనం పూర్తిగా పురుషార్థానికి లోబడినది. మనం ఏ నట్టింట్లో జన్మించామో మార్చడం ఎవరికీ సాధ్యం కాదు, కానీ ఆ కుటుంబం మనకు ప్రసాదించిన పరిమిత అవకాశాలను ఆయుధాలుగా చేసుకుని ఎలా పైకి ఎదగాలో స్వయంగా నిర్ణయించుకోగలం. పవిత్ర భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి ఉపదేశించిన దివ్యబోధలో కర్మ సిద్ధాంతమే పరమావధిగా నిలుస్తుంది. ఫలితంపై ఆశలు వదిలేసి, కర్మను నిర్వర్తించడమే మానవుడిగా నీ కనీస బాధ్యత అనేది ఆ బోధనల అంతరార్థం. ఇది కేవలం మత గ్రంథాలకే పరిమితమైన సూత్రం కాదు, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ ఆచరించదగ్గ ఒక అద్భుతమైన జీవన వేదం. నిరాశలో ఉన్న మనిషిని సైతం ఇది కార్యోన్ముఖుడిని చేస్తుంది. చరిత్రాత్మక పుటలను ఒక్కసారి వెనక్కి తిప్పినా, ప్రస్తుత ఆధునిక సమాజ సంస్కృతిని నిశితంగా పరిశీలించినా, ఎందరో మహానుభావులు తమ పుట్టుకను కాదు, తాము నమ్మిన శ్రమనే తమ శాశ్వత గుర్తింపుగా మార్చుకున్నారు. అత్యంత సామాన్యమైన, కర్బుజాల వంటి పేదరికంలో మగ్గిపోయే కుటుంబాలలో జన్మించిన వ్యక్తులు తమ అచంచలమైన పట్టుదల, నిరంతర కృషితో సమాజ శిఖరాగ్రాన నిలిచిన ఉదాహరణలు అనంతం. ఒక నిరుపేద రైతు గడపలో పుట్టిన విద్యార్థి అంతరిక్ష శాస్త్రవేత్తగా ఎదగడం, మారుమూల పల్లెటూరి మట్టిలో ఆడిన అమాయక బాలిక ఒలింపిక్స్ వేదికపై దేశ పతాకాన్ని ఎగురవేయడం ఇలాంటి స్ఫూర్తిదాయక గాథలు మనకు ఒకే సత్యాన్ని చాటిచెబుతాయి. పుట్టుక అనేది కేవలం జీవన పరుగు పందెంలో ఒక ప్రారంభ బిందువు మాత్రమే, అది గమ్యస్థానాన్ని శాసించలేదు. అదే తరుణంలో, సకల ఐశ్వర్యాలు దండిగా ఉన్న సంపన్న కుటుంబాలలో జన్మించి, లగ్జరీ జీవితం మరియు అపారమైన అవకాశాలు ముంగిట ఉన్నప్పటికీ, వాటిని సద్వినియోగం చేసుకోలేక వ్యసనాల బారిన పడి జీవితాన్ని బుగ్గి చేసుకున్న వారి కథలు కూడా సమాజంలో తక్కువేమీ లేవు. దీనిని బట్టి మనకు తేటతెల్లమయ్యే పరమార్థం ఒక్కటే, పుట్టుక మనకు కేవలం ఒక ప్రారంభ భౌతిక పరిస్థితిని మాత్రమే ఇస్తుంది, కానీ గమ్య విజయ తీరాలను అది బహుమతిగా ఇవ్వలేదు. గమ్యస్థానం మనం చేసే నిరంతర ప్రయత్నాలపైనే ఆధారపడి ఉంటుంది.

జీవితం పట్ల బాధ్యత అనేది కేవలం వైయుక్తికమైన స్వార్థ అభివృద్ధికే పరిమితం కాకూడదు. అది సమాజం పట్ల, కన్నవారి పట్ల, మన చుట్టూ ఉన్న ప్రకృతి పరిసరాల పట్ల మనకున్న నైతిక కర్తవ్యాన్ని ప్రతిబింబిస్తుంది. మనం ఏ సామాజిక నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, మన చుట్టూ ఉన్న సమాజాన్ని మన వంతుగా కొద్దిగానైనా మెరుగుపరచడం పరమ కర్తవ్యం. ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయడం, ఒక వైద్యుడు రోగులకు నిస్వార్థంగా సేవ చేయడం, ఒక పౌరుడు నీతిగా జీవించడం ఇవన్నీ జీవన బాధ్యతలే. కష్టాలు ఎదురైనప్పుడు విధిని నిందించకుండా, పరిష్కారాల వైపు అడుగులు వేయడమే అసలైన వ్యక్తిత్వ పరిపక్వత. నేను ఇలాంటి దరిద్రంలో పుట్టాను కాబట్టి నా రాత ఇంతే అని సరిపెట్టుకోవడం కంటే, నేను పేదవాడిగా పుట్టాను, కానీ నా జీవితాన్ని ఒక సామ్రాజ్యంగా మార్చుకునే మేధోశక్తి నాకుంది అని దృఢంగా విశ్వసించడమే నిజమైన మానసిక పరిణితి. ప్రతికూల పరిస్థితులను అనుకూల అవకాశాలుగా మలచుకునే సత్తా మనిషి ఆలోచనా సరళిలోనే దాగి ఉంటుంది. ఏడ్చే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడి ఇక్కడే సార్థకమవుతుంది. మన బాధ్యతను మనం సక్రమంగా నెరవేర్చినప్పుడే మానవ జన్మకు ఒక అర్థం లభిస్తుంది. అయితే, జీవిత బాధ్యత కేవలం ఒక వ్యక్తిగత అంశమే అని చెబితే అది అసంపూర్ణ సత్యం అవుతుంది. సమాజం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, విద్యా వ్యవస్థలు కూడా ప్రతి పౌరుడికి సమానమైన జీవన అవకాశాలు కల్పించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సి ఉంటుంది. పుట్టుకతోనే ఏర్పడే సహజ సామాజిక అసమానతలను రూపుమాపడంలో వ్యవస్థల పాత్ర అత్యంత కీలకం. వ్యక్తిగత ప్రతిభ ఎంత ముఖ్యమో, దానికి తగిన వేదికను ఇచ్చే సమానత్వ వ్యవస్థ కూడా అంతే ముఖ్యం. ఈ రెండింటి సముచిత కలయికే ఆరోగ్యకరమైన సామాజిక న్యాయానికి పునాది. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు సమాజం పట్ల కనీస కర్తవ్యాలను ఎల్లప్పుడూ మరువకూడదు. ఇది దేశ ప్రగతికి ఎంతగానో తోడ్పడుతుంది. సారాంశంలో, పుట్టుక అనేది ప్రకృతి సంకల్పం మరియు కాల పరిస్థితులు కలిసి సృష్టించే ఒక యాదృచ్ఛిక సంఘటన మాత్రమే. దానిపై మనకు ఎటువంటి నియంత్రణ లేదు. కానీ, ఆ పుట్టుక తర్వాత లభించే ప్రతి అమూల్యమైన క్షణం, ప్రతి నూతన అవకాశం, ప్రతి కీలక నిర్ణయం - ఇవన్నీ కేవలం మన ఆలోచనలపైనే ఆధారపడి ఉంటాయి. జీవితం ఒక స్వచ్ఛమైన ఖాళీ కాన్వాస్ లాంటిది. పుట్టుక ఆ కాన్వాస్‌కు ప్రాథమిక రంగును మాత్రమే ఇస్తుంది, కానీ దానిపై అద్భుతమైన రంగుల చైతన్య చిత్రాన్ని గీయాల్సింది మనమే. ఆ చిత్రం ఒక అద్భుత కళాఖండంలా మారుతుందా లేదా అనేది మన సంకల్పం, శ్రమపైనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి, పుట్టుక మన నిర్ణయం కాదు అనేది ఎంత నిజమో, జీవిత గమ్య బాధ్యత మనదే అనేది అంతకన్నా పరమ సత్యం. ఈ నగ్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. అప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుంది.



డాక్టర్ సూర్యదేవర రామకృష్ణ,
9490754169

## ప్రకాష్ రాజ్‌ను ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు ఆధ్యాత్మిక గురువులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఓ యూట్యూబర్‌కు ప్రకాశ్ రాజ్ మద్దతు తెలపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన రావణ్ అనే యూట్యూబర్‌ను అనుచిత వ్యాఖ్యల కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టును తప్పుబడుతూ ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఇలా అరెస్టులు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో బుధవారం విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకాశ్ రాజ్ తీరు సిగ్గుచేటని, ఆయన వ్యక్తిగత దూషణలను, మత విద్వేషాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.

## క్రాంతి కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

ఆత్మహత్యే నిదర్శనమని అన్నారు. "ఆత్మహత్య చేసుకునే ముందు క్రాంతి కుమార్ స్వయంగా సెల్ఫీ వీడియో తీసి, సీఐ నాగరాజు, ఇతర పోలీసుల వేధింపుల గురించి వివరించారు. అయినా ఇంతవరకు బాధ్యులపై చర్యలు తీసుకోలేదు" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎనిమిదేళ్ల క్రితం నమోదైన చిన్న కేసుల కోసం గత మూడు నెలలుగా రోజూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేధించడం వల్లే అతను ప్రాణాలు తీసుకున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి నివాసానికి, డీజీపీ, హోంమంత్రి కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగిందని జగన్ అన్నారు. "సీఐని కమిషనర్, కమిషనర్‌ను డీజీపీ, డీజీపీని ముఖ్యమంత్రి కాపాడుతున్నారు. ఇది ఒక ప్రొటెక్షన్ రాకెట్‌లా నడుస్తోంది" అని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయకపోవడం దారుణమన్నారు. క్రాంతి కుమార్ కుటుంబానికి న్యాయపరమైన సహాయంతో సహా అన్ని విధాలా అండగా ఉంటామని జగన్ స్పష్టం చేశారు.

## తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

తీసుకుంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7,345కోట్లతో మొదటి దశ పనులు చేపట్టనున్నారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. గోదాములు, విద్యాలయాలు, సంస్థల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

## ఇస్రోకు బాంబు బెదిరింపు మెయిల్

లభించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇది నకిలీ బాంబు బెదిరింపు అయి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ-మెయిల్ ఎవరు పంపారు? ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలావుండగా దిల్లీ పోలీసులు నకిలీ బాంబు బెదిరింపులకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. యూపీలోని గాజియాబాద్‌కు చెందిన అతడు.. ఎన్ఐఏ, డీఆర్‌డీఓ, కేంద్ర పౌర విమానయాన శాఖ సహా పలు ప్రభుత్వ కార్యాలయాలకు బెదిరింపు మెయిల్స్ పంపించినట్లు పోలీసులు వెల్లడించారు. సాంకేతికత సాయంతో నిందితుడిని గుర్తించి కస్టడీలోకి తీసుకున్నారు. అతడు కొన్నేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నివాసంలో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదని పేర్కొన్నారు.

## నైపుణ్యాలు శూన్యం

అంతర్జాతీయ ప్రమాణాలతో శ్రీసిటీ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు గ్యారంటీ ఉపాధి కల్పించాలని మాకు దిశానిర్దేశం చేశారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే సింగపూర్, కెనడా, జర్మనీ వంటి దేశాల్లో అమలవుతున్న వర్క్-స్టడీ మోడల్‌లో ఈ వర్సిటీని తీర్చిదిద్దాం" అని వివరించారు. వర్సిటీలో ఇంక్యుబేషన్, ఇన్నొవేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రవీణ్ అక్కిరాజు తదితరులు పాల్గొన్నారు. కార్నెగి మెలాన్ యూనివర్సిటీకి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ రాజారెడ్డి, కేంద్ర మాజీ వాణిజ్య కార్యదర్శి జీకే పిళ్లై పంపిన సందేశాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

## ఆమె అందమైన నా చిట్టి చెల్లి : ప్రధాని మోదీ

తకాయిచి సంతోషం వ్యక్తంచేశారు. ఇరు దేశాలు అభివృద్ధి దిశగా సాగుతున్నాయని పేర్కొన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం జరిగింది. రక్షణ, సాంకేతిక సహా పలు అంశాలపై వీరు చర్చలు జరిపారు. అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. పరస్పర విశ్వాసం, వ్యూహాత్మక రంగాలలో ద్వైపాక్షిక సహకారంతో రెండు దేశాలు ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న అస్థిరత పరిస్థితుల్లో దేశాల మధ్య పరస్పర విశ్వాసమే వ్యూహాత్మక ఆస్తి అని ప్రధాని పునరుద్ఘాటించారు. దానికి అనుగుణంగానే భారత్-జపాన్ భాగస్వామ్యం ఉండటం గర్వకారణమని మోదీ కొనియాడారు.

## 'ఉగ్రవాది ఉగ్రవాదే'.. ఐరాస వేదికగా గళమెత్తిన భారత్

కలిసికట్టుగా పనిచేయాలి" అని మనదేశం తరఫున హరీశ్ పిలుపునిచ్చారు. సీమాంతర ఉగ్రవాదం వల్ల భారత్ భారీగా నష్టపోతోందని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. "సొంత ప్రజలకు కలిగిన ఈ వేదన భారతదేశ వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. రాజకీయ కారణాలు, వ్యూహాత్మక లెక్కలతో సంబంధం లేకుండా ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిస్సందేహంగా ఖండించాలి. అంతర్జాతీయ సమాజం అంగీకరించిన ఫ్రేమ్‌వర్క్ లేకపోవడం వల్ల.. టెర్రరిజానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా చర్యలు తీసుకోవడం వీలుకావడం లేదు. నియమనిబంధనల్లో ఈ లోపాలను సరిచేసేలా, ఉగ్రముఠాలకు నిధులు, ఆయుధాలు అందకుండా నిరోధించేలా చట్టాలు ఆవశ్యకం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడి.. ఒక్కతాటిపైకి రావడానికి అవసరమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించాలని సభ్యదేశాలను కోరారు. డ్రోన్లు, ఏఐ, డీప్‌ఫేక్, వర్చువల్ కరెన్సీలు, డార్క్‌వెబ్ వంటి సాంకేతికతలను ఉగ్రవాద సంస్థలు విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఉగ్రదాడులతో నేరుగా ప్రభావితమయ్యే బాధితులకు పునరావాసం కల్పించే ప్రయత్నాలపైనా అంతర్జాతీయ సమాజం దృష్టిసారించాలని కోరారు.

# ఎడిటర్ వాయిస్

## ఆరోగ్యమే అసలైన సంపద

మనిషి జీవితంలో సంపదలు, పదవులు, ఆస్తులు ఎంత ఉన్నా ఆరోగ్యం లేకపోతే అవన్నీ వ్యర్థమే. అందుకే పెద్దలు "ఆరోగ్యమే మహాభాగ్యం" అని అన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై నిర్లక్ష్యం పెరుగుతోంది. అదే అనేక అనారోగ్య సమస్యలకు మూల కారణంగా మారుతోంది. మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం, మానసిక ఒత్తిడి, నిద్రలేమి, కాలుష్యం వంటి కారణాలతో మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒకప్పుడు వృద్ధాప్యంలో కనిపించే ఈ సమస్యలు నేడు యువతలో కూడా సాధారణమవుతున్నాయి. ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య బీమా పథకాలు అమలు చేస్తున్నాయి. అయితే చికిత్స కంటే నివారణకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతి కుటుంబం సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, పరిశుభ్రమైన పరిసరాలు, తగినంత నిద్ర, సమయానికి ఆరోగ్య పరీక్షలను జీవితంలో భాగం చేసుకోవాలి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం కూడా అత్యంత అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు, మందులు, పరీక్షా పరికరాలు, అత్యవసర వైద్య సదుపాయాలు మరింత బలోపేతం కావాలి. పేదలకు వైద్యం భారంగా మారకుండా సమర్థవంతమైన ఆరోగ్య విధానాలు అమలు కావాలి.

సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే నిర్ధారణ లేని వైద్య సలహాలను నమ్మడం ప్రమాదకరం. ఏ అనారోగ్య సమస్య వచ్చినా అర్హత కలిగిన వైద్యులను సంప్రదించడం మాత్రమే సరైన మార్గం. స్వయంగా మందులు వాడటం లేదా వదంతులను నమ్మడం ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తుంది.

ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆరోగ్యవంతమైన కుటుంబం ఏర్పడుతుంది. ఆరోగ్యవంతమైన కుటుంబాలతోనే బలమైన సమాజం నిర్మితమవుతుంది. కాబట్టి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, మంచి అలవాట్లను పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.



ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఖర్చు కాదు... అది జీవితంలో అత్యుత్తమ పెట్టుబడి.

"ఆరోగ్యమే అసలైన సంపద... నివారణే ఉత్తమ వైద్యం."

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైమ్ వాయిస్

## ఏసీబీ వలలో 'అవినీతి' తిమింగలం..

### కళ్లు చెదిరేలా ఆస్తులు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో పనిచేస్తున్న భీమ్‌రెడ్డి.. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో గురువారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగించారు. నార్సింగిలో ఆయన ఇల్లు సహా రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కళ్లుచెదిరే రీతిలో ఆస్తులను ఏసీబీ గుర్తించింది. విల్లా, ఇళ్లు, ఫ్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ భీమ్‌రెడ్డికి వ్యవసాయ భూములు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఆయన ఇంట్లో భారీ స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, సుమారు రూ.43.06 లక్షల నగదు, దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, 23 విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వెస్పెల్లా మెడోస్‌లో విల్లా, టెలికాంనగర్‌లో జీప్లస్2 పెంట్‌హౌస్‌తో ఇల్లు, ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో ఒక ఫ్లాట్, మణికొండలో 500 గజాల జి+5 కమర్షియల్ కాంప్లెక్స్‌లో వాటా, 3,000 చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్‌లను గుర్తించారు. తెల్లాపూర్‌లో రెండు ఫ్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. కర్ణాటకలో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములు ఉన్నట్లు గుర్తించారు. వేర్వేరు చోట్ల దాదాపు 45 ఎకరాలు ఉన్నట్లు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ప్లాట్, పటాన్‌చెరులో మరో 200 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 1,000 గజాల స్థలం, 2 ఎకరాల వ్యవసాయ భూమి, శ్రీరాఘవేంద్ర రాక్‌శాండ్ మినరల్స్‌లో రూ.75 లక్షల పెట్టుబడి, వికారాబాద్ జిల్లాలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. డీఎస్పీ బ్యాంకు ఖాతాల్లో రూ.19.91 లక్షల నిల్వలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు తేల్చారు.

## పోలీసుల వేషంలో దోపిడీ..

### బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తామని ఆశ చూపి..



**సత్తుపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** బ్లాక్‌మనీని వైట్‌గా మారుస్తామని అమాయకులకు ఆశ చూపించి.. అనంతరం పోలీసుల వేషంలో బెదిరించి నగదు దోచుకున్న ముఠాను సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో 14 మంది నిందితుల్లో 12 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఫౌరేబి తెలిపారు. సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. నిందితుల్లో ఓ కానిస్టేబుల్, ఆర్ఎస్సై కూడా ఉన్నట్లు తెలిపారు. ఏసీపీ కథనం ప్రకారం.. గత నెల 25న కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పట్టణ సీఐ టి. శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గంగారం శివారులో నిర్వహిస్తున్న తనిఖీల్లో 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు విషయం తెలిసింది. దర్యాప్తులో ఏలూరు జిల్లా వెంకటాపురానికి చెందిన ఈద చంటిబాబు ఈ ముఠా సూత్రధారిగా గుర్తించారు. అతడు మరో 13 మందితో కలిసి వివిధ సిమ్‌కార్డుల ద్వారా అమాయకులకు ఫోన్ చేసి, తాము రియల్ ఎస్టేట్ వ్యాపారులమని.. తమ వద్ద ఉన్న బ్లాక్‌మనీని వైట్‌మనీగా మార్చుకోవాల్సి ఉందని నమ్మించేవారు.

**నిందితుల్లో కానిస్టేబుల్, ఆర్ఎస్సై..**

రూ.10 లక్షలు ఇస్తే రూ.40 లక్షలు ఖాతాలో జమ చేస్తామని ఆశ చూపించి బాధితులను నిర్ణయించిన ప్రాంతానికి రప్పించేవారు. బాధితులు నగదు తీసుకొచ్చిన తర్వాత డమ్మీ కరెన్సీ నింపిన బ్యాగును ఇచ్చేవారు. అదే సమయంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ముఠాలోని కొందరు నిజమైన పోలీసులు.. నకిలీ పోలీసులతో అక్కడికి చేరుకుని దాడి చేసేవారు. నకిలీ కరెన్సీ వ్యాపారం చేస్తున్నారంటూ బెదిరించి బాధితుల వద్ద ఉన్న నగదును లాక్కొని పరారయ్యేవారు. ఇదే తరహాలో పలు ప్రాంతాల్లో మోసాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో టీజీఎస్పీ 15వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ ముళ్లగిరి వర్ధన్, ఆర్ఎస్సై బైరా కేశవరావు ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని ఏసీపీ తెలిపారు.

**రూ.17 లక్షల నగదు, మూడు కార్లు స్వాధీనం**

నిందితుల వద్ద నుంచి రూ.17.60 లక్షల నగదు, మూడు కార్లు, ఓ స్కూటీ, సెల్‌ఫోన్లు, పోలీసు దుస్తులు, బేడీలు, డమ్మీ కరెన్సీ నోట్ల బండిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. కేసును ఛేదించిన సత్తుపల్లి సీఐ టి. శ్రీహరి ఆధ్వర్యంలోని పోలీసు బృందాన్ని ఏసీపీ అభినందించి రివార్డులు అందజేశారు. ప్రజలు బ్లాక్‌మనీ మార్పిడి పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్, భారీ లాభాల ఆఫర్లను నమ్మవద్దని, అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలపాలని ఇవ్వాలని ఏసీపీ వసుంధర యాదవ్ సూచించారు.

మద్యం తాగి సెలూన్‌లోకి

## రావద్దన్నందుకు యువకుడి హత్య

**ఒంగోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** మద్యం తాగి సెలూన్‌లోకి రావద్దని వారించినందుకు యువకుడిపై కత్తెరతో దాడి చేసి దారుణంగా హత్య చేసిన ఘటన ఒంగోలులో చోటుచేసుకుంది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని 60 అడుగుల రోడ్డులో శ్రీనివాస సెలూన్‌లో మహేంద్ర (30) అనే యువకుడు పనిచేస్తుంటాడు. కొండపి మండలం నేతివారిపాలెం గ్రామానికి చెందిన నాగినేని రామారావు గురువారం సాయంత్రం సెలూన్ వద్దకు వచ్చాడు. అప్పటికే అతడు మద్యం మత్తులో ఉండటంతో మహేంద్ర నిలువరించాడు. లోపలికి రావద్దని చెప్పాడు. దీంతో ఆగ్రహించిన రామారావు దుకాణంలోని కత్తెర తీసుకొని మహేంద్ర మెడపై దాడి చేశాడు. ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. అప్పటికే మహేంద్ర గొంతుపై తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు అక్కడికి చేరుకొని మహేంద్రను ఆస్పత్రికి తరలించారు. అతడిపై దాడి చేసిన రామారావుకు దేహశుద్ధి చేశారు. ఆస్పత్రికి తరలించే సమయానికి మహేంద్ర మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. స్థానికుల దాడిలో గాయపడిన రామారావును సైతం జీజీహెచ్‌కు తరలించారు. మద్యం మత్తు, క్షణికావేశంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. తాలూకా సీఐ టి.విజయకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాయికృష్ణ మృతి కేసు..

## 8 రోజుల పోలీస్ కస్టడీకి సీఐ నాగరాజు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గాదె సాయికృష్ణ మృతి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సీఐ నాగరాజు పోలీస్ కస్టడీకి విజయవాడ కోర్టు అనుమతించింది. ఆయన్ను 8 రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న నాగరాజును.. రాజమహేంద్రవరం జైలులో విచారించాలని పేర్కొంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారించాలని సూచించింది. న్యాయవాది సమక్షంలో ఆడియో, వీడియో రికార్డుతో విచారణ జరపాలని కోర్టు పేర్కొంది. విచారణ అనంతరం రికార్డులను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

## "నువ్వు చావకపోతే.. మన విషయం చెప్పి పెళ్లి చెడగొడతా"

### పురుగుల మందు ఇచ్చి బ్లాక్‌మెయిల్ చేసిన వివాహితుడు.. యువతి ఆత్మహత్య



**గరివిడి, విశ్వం వాయిస్ న్యూస్ :** వివాహ నిశ్చితార్థం వేళ యువతి బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన విజయనగరం జిల్లా గరివిడి మండలం తోండ్రంగిలో చోటుచేసుకుంది. గరివిడి ఎస్సై లోకేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. తోండ్రంగి గ్రామానికి చెందిన అఖిల (22)కు అదే గ్రామానికి చెందిన వివాహితుడు రాము నాయుడుతో పరిచయముంది. ఆ పరిచయం ప్రేమగా మారింది. యువతికి పెద్దలు కుదిర్చిన వ్యక్తితో గురువారం నిశ్చితార్థం జరగాల్సి ఉంది. ఈ విషయం తెలియడంతో అఖిలను రాము నాయుడు బెదిరించాడు. మంగళవారం ఆమెకు పురుగుల మందు ఇచ్చాడు. "నువ్వు చావకపోతే మన విషయం చెప్పి పెళ్లి చెడగొడతా" అని బ్లాక్‌మెయిల్ చేశాడు. దీంతో యువతి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందింది. చికిత్స పొందుతున్న సమయంలో అఖిల వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## క్వారీలో ఘోరం.. బండరాయి దొర్లిపడి ఏడుగురి మృతి

**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కర్ణాటకలోని బెంగళూరు సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. క్వారీలో రాయిని కదిలిస్తున్న సమయంలో దొర్లిపడింది. దాని కింద చిక్కుకొని ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డారు. భారీ యంత్రాన్ని తీసుకొచ్చి బండరాయిని తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మృతులను బిహార్‌కు చెందిన వలస కూలీలుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శుక్రవారం ప్రత్యేకం • క్రైస్తవ ఆత్మీయ సందేశం • కుటుంబ ప్రార్థన

భక్తి వాయిస్ — అన్ని మతాలు • ఒకే మానవత్వం

# భక్తి వాయిస్ క్రిస్టియన్ ప్రత్యేకం
# సిలువలో లభించిన నిరీక్షణ

### వాక్యం

"నేనే మార్గమును సత్యమును జీవమును యొబ్బాను; నా ద్వారా నను ఎవడును తండ్రియొద్దకు రాడు."
— యోహాను 14:6

శుక్రవారం క్రైస్తవ విశ్వాసంతో జీతితమైన ఆత్మీ ఒక్కరి పార్థనలో నిరీక్షణ రేకత్త ఒక దివ్యమైన కానుకరా ఇది మనకు కలుగు సిలువనే చూడవచ్చు. త్యాగాన్ని. కష్టసమయాన్ని, మనకు గెల్పువనే మార్గమన చూపించే ఇది. మనకు దేవుడు ఇచ్చిన గట్టి నమ్మకం కావాలి. ఇది నిరీక్షణకు, రక్షణకు, దేవుని అపారమైన ప్రేమకు.

నేడు సమాజంలో మనుషులు ఎన్నో రకాల ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, ఆరోగ్య భారాలు, ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనం బలహీనపడకూడదని క్రీస్తు మనకు బలం ఇస్తాడు. సిలువ మన కష్టములకు, విమోచనంగా నిలిచింది. సిలువ ద్వారా మనకు పాపమోక్షం, నిత్యజీవం, పరమశాంతి కలిగింది. దాములో ఉన్నవారికి ఆశ్రయం, దారంలో ఉన్నవారికి కొత్త ఆశను ఇస్తుంది ఆమె.

### దైవ సందేశం

**లోకపు చేతలిని తరిమే దైవ వెలుగు**

లోక జీవితం ఎంత ప్రలోభంగా ఉన్నా, ఒక నమ్మి వెలుగు దాన్ని. తరిమేస్తుంది. ఆ వెలుగు మన జీవితాల్లోకి క్రీస్తు ద్వారా ప్రవేశిస్తుంది. దేవుని వాక్యం మనకు మార్గదర్శక కనువిందుగా నిలుస్తుంది. మన దినచర్యను దైవమునకు యరరత్యగా మార్చితే అపాత రక్షణలు, శాంతి మర్గం, ఆత్మ శాంతి కలుగుతుంది. ఇలాంటి సమయాలయిష్ట ప్రమాద వర్తంలో క్రీస్తు ప్రేమ, సహనం, ప్రార్థన, కృప మనకు ఆతత్రబలంగా నిలుస్తాయి. ఇది మన నిరీక్షణకు, రక్షణకు, శాశ్వత జీవితానికి దాలర చూపుతుంది.

క్రీస్తు లోకంలోని ద్వంద్వములకు తనే తీరువు చూపించాడు. లోకపు చేదు భావాలను తరిమి, కేవలం సాంత్వనం, గౌరవం, పరిపూర్ణ జీవితం అందించాడు. సదాకాలంలో నిండిన శాంతియుత జీవితం పొందాలంటే, దేవుని వాక్యం మన మనస్సుకు ఏకైక మార్గం. దేవునితో మాటలాడి, ఆయన చిత్తాన్ని. అనుసరించాలి. ఇది నిరీక్షణకు నిదర్శనం.

మన కుటుంబ జీవితాలు, మన మనసు నిద్యాదానికి, మన కృపాధరంతో ప్రార్థన మనకు ఎదుగుదలకు బలంగా నిలుస్తుంది. కొలత్తువి ప్రతి కుటుంబం దైవస్మరణలో నిలవాలని. ప్రేమ పరమాత్మ ప్రేమయే మనుగడగా ప్రతిరోజూ గుర్తుంచుకుందాం. ప్రతి కుటుంబం సమాధానానికి నిలయంగా ఉండాలి.

### ఆత్మీయ వాక్యాలు

- "ఈ ప్పాదయశ్వకముగా యెహోవా యొద్ద నిశ్చయముగా కూడిన విశ్వాసము కలుగజేయును వల్లమ." — యెషయా 3:5
- "భయపడకు, నేను నిన్ను తోడుదును; దిగులుపడకు, నేను ప్ర." — యెషయా 41:10
- క్షమాశ్వాసల్లో కాపున వాక్యం. దాంరిలోక తపస వాక్యమే మన జీవము."
- "నిత్యం మపమ్మును కనుగొను వాడందున, అతడు మనకు కాపలి, నీమ లోటు లేకుండాచేయును."

### ప్రత్యేక ప్రార్థన విజ్ఞాపనలు

**కఱ శుక్రవారం మనమందరి ఈ విషయాల కోసం ప్రార్థించండి,**

1. **దేశ నాయకత్వం కోసం:** మన దేశంలో శాంతి, సోదరభావం, న్యాయం నిలిచేందుకు ప్రార్థించండి.
2. **యువత భవిష్యత్తు కోసం:** విద్యాలల్లో, యువత మంచి మార్గంలో నడిచేలా, దుర్మార్గాల నుంచి రక్షణ కోసం ప్రార్థించండి.
3. **ఆరోగ్యం మరియు వ్యక్తతల కోసం:** ఆరోగ్యము, బలము, మానసిక శాంతి కోసం ప్రతి కుటుంబ సభ్యుల కోసం ప్రార్థించండి.
4. **కుటుంబ సమాధానం కోసం:** ప్రతి ఇంటిలో ప్రేమ, ఏకత్వం, క్షమ, దైవస్మరణ నిలచివుండాలని ప్రార్థించండి.

### ముగింపు సందేశం

సిలువ మనకు మోక్షాన్ని, న్యాన జీవనవాన్ని ఇస్తుంది. దేవుని ప్రేమలో నిలదొక్కుకుంటే మన జీవితం మారతుంది. మనసులోని భయాలను, సందేహాలను తరిమివేసు శాంతి పొందడానికి క్రీస్తు రక్షణదాయకుడు. మనం దైవస్తరణంలో లేరర్తిఅరోసదాజాలాంఆ, మనవ వరవర జంరం మాటిర్తిటి.

**సిలువను చూడు... నిరీక్షణను పొందు.**
**దేవుని వాక్యాన్ని నమ్ము... జీవితంలో వెలుగును పొందు.**

భక్తి వాయిస్ క్రిస్టియన్ ప్రత్యేకం

# రాజమండ్రిలో శాంతి భద్రతల పరిరక్షణలో అట్టర్ ప్లాప్

## పుష్కరాల అభివృద్ధి పనులు, నిధులపై ఆదిరెడ్డి మాట్లాడాలి : వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి, వాసంశెట్టి గంగాధరరావు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో రాజమహేంద్రవరంలో శాంతి భద్రతల పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ఎమ్మెల్యేగా ఉన్న మీరే గన్ లైసెన్సు తీసుకుంటున్నట్టు చెబుతున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నూజివీడు పరిశీకులు, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు నిలదీసారు. ఇటీవల కురిసిన చిన్న వర్షానికే నగరం మొత్తం జలమయం అయ్యిందని, కంబాచెరువులో చేపల పెంపకం దారులు డ్రైనేజీ నీరు రాకుండా ఇసుక బస్తాలు అడ్డుకట్టగా వేయడంతోనే తుమ్మలావ, ఆర్యాపురం తదితర ప్రాంతాలు నీటమునిగాయని ఆరోపించారు. వారి చేపలు చనిపోతాయనే ఆలోచించారే తప్ప పల్లపు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజల పరిస్థితికి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కార్పొరేషన్ కమీషనర్ అలసత్వం, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఎదురైందని విమర్శించారు. వెంటనే ఈ ఘటనకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. సాక్షాత్తూ ఎమ్మెల్యేనే నిఘా వర్గాల హెచ్చరికలతో గన్ లైసెన్స్ తీసుకుంటే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయనడానికి అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు. మీకు అంతగా భద్రత కావాలంటే గన్‌మెన్ల సంఖ్యను 2 ప్లస్ 2కి పెంచుకోవాలని సూచించారు. వైసిపి పాలనలో ఇటువంటి అరాచకాలు ఎప్పుడు జరగలేదని కూటమి అధికారంలోకి వచ్చిన తరువాతనే జరుగుతున్నాయన్న విషయాన్ని గ్రహించాలన్నారు. వైసిపి నాయకులపై తప్పుడు కేసులు బనాయించి బైండోవర్ చేస్తున్నారని, రెండు కేసులు మాత్రమే ఉన్న బీసీ నాయకుడు పీతా రామకృష్ణపై 40వ డివిజన్‌లో జరిగిన ఘటన నేపథ్యంలో తప్పుడు కేసు పెట్టి పిడి యాక్ట్ ప్రయోగించడం మీవల్లనే జరిగిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వాసుపత్రిలో రెండు, మూడు అంతస్తుల్లో సైతం కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నా సరైన విచారణ చేయడం లేదన్నారు. ప్రభుత్వాసుపత్రిలో జయంతి అనే మహిళ వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా చనిపోతే తుతూ మంత్రంగా విచారణ చేసి మళ్లీ పోస్టింగు ఇచ్చేసారని ఆరోపించారు. ఆమె వైద్యురాలి నిర్లక్ష్యం వల్లనే చనిపోయిందని అప్పటి సూపరింటెండెంట్ విచారణ ద్వారా నిర్ధారించారని తెలిపారు. జగన్ హయాంలో నాడు-నేడుతో అందంగా అభివృద్ధి చేసిన పాఠశాలల్లో విద్యార్థులకు మంచి మార్కులు వస్తే అది కూడా మీ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. అసలు గోదావరి పుష్కరాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్ని నిధులు వచ్చాయి? వాటిని ఎక్కడ ఏ విధంగా ఖర్చు చేస్తున్నారో చెప్పగలరా అని సవాల్ విసిరారు, రివర్ ఫ్రంట్, రైల్వే స్టేషన్ అభివృద్ధికి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ నిధులు తెస్తే ఆ పనులు ఇంకా పూర్తి చేయలేక అపసోపాలు పడుతున్నారని విమర్శించారు. నగరంలో రాజకీయ పార్టీలు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు ఎందరో ఉన్నారని వారితో ఒక సమావేశం నిర్వహించి గోదావరి పుష్కరాలపై సలహాలు, సూచనలు తీసుకుంటే మీకే మంచిదన్నారు. రివర్ ఫ్రంట్ పనులతో పాటు దివాన్ చెరువు వంతెన నిర్మాణ పనులు ఏడాదిలో పూర్తవుతాయన్న గ్యారంటీ లేదన్నారు. సిఎంఆర్ఎఫ్ సహా అన్ని అంకెల గారడీయే తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి కూడా సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదని చెప్పడం ఈ శతాబ్దపు అబద్ధాలలో ఒకటని అన్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని దానితోపాటు పీఎంఆర్ఎఫ్ నిధులు కూడా కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఇచ్చినట్టు రికార్డు ఎవిడెన్స్ మా వద్ద ఉందని చూపించడానికి కూడా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికైనా జరుగుతున్న వైఫల్యాలు, చేయాల్సిన అభివృద్ధిపై దృష్టిసారిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గోదావరి పుష్కరాలకు లక్షలాదిగా తరలివచ్చే దేశ, విదేశీ యాత్రీకులు నగరాన్ని తిట్టుకునే పరిస్థితి తీసుకుని రావద్దని సూచించారు. రామశర్మ, చిట్టూరి ప్రవీణ్ చౌదరి వంటి వారితో మార్గాని భరత్‌కు వ్యతిరేకంగా మాట్లాడించే కుట్రలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మా పార్టీలో ఉన్న కొందరు సహకరించడం వల్లనే ఇలా జరుగుతోందని పేర్కొన్నారు. మీ పార్టీ నాయకులు, మీరు మాట్లాడిన ఆడియోలు బయటపడితే ఎఐ అంటున్నారని, మా వాళ్లు మాట్లాడివన్నీ నిజాలు అని మాపై బురద జల్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో వైసిపి సీనియర్ నాయకులు సప్పా ఆదినారాయణ, రొక్కం త్రినాధ్, బిల్డర్ చిన్న, తిరగటి దుర్గ, నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, మదీనా భాషా, నందం స్వామి, కొమ్మోజు దుర్గారావు, దాది గౌరీ శంకర్, నగరబోయిన శ్రీను, బత్తిన అన్నవరం, అజ్జరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ పాఠశాలల

# ఫీజుల దందాను అరికట్టకపోతే ఉద్యమిస్తాం

## స్వతంత్ర జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి, విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయని "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ బర్రే ఆనంద్ కుమార్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో పదిమంది సంబంధిత శాఖ, ఉన్నతస్థాయి అధికారులకు సమగ్ర న్యాయపరమైన వినతి పత్రాన్ని సమర్పిస్తూ జిల్లా స్థాయిలో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను బలవంతంగా పాఠశాలల్లోనే లేదా యాజమాన్యం సూచించిన దుకాణాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, షూస్, స్టేషనరీ, ఇతర విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని, మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నాయని, అలాగే వివిధ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 21ఎ, 38, 39(ఎఫ్) ప్రకారం ఉచిత విద్య అందించాల్సి ఉన్నా నిబంధనలు పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతి పాఠశాల తన ఆమోదిత ఫీజు నిర్మాణం, పుస్తకాల జాబితా, యూనిఫాం వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలని, తల్లిదండ్రులు తమకు నచ్చిన దుకాణంలో వాటిని కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ ఉందని స్పష్టంగా ప్రకటించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా పరిపాలనాధికారులు వెంటనే రెవెన్యూ, పాఠశాల విద్యాశాఖ, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులతో కూడిన జిల్లా స్థాయి ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లాలోని అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సముచిత చర్యలు తీసుకోకపోతే చట్టబద్ధమైన అన్ని న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించి, అవసరమైతే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం లేదా తగిన రిట్ పిటిషన్ ద్వారా ఆశ్రయిస్తామని బర్రే ఆనంద్ కుమార్ హెచ్చరించారు.

### రక్షణ చట్టంపై నారా లోకేష్‌కు

# న్యాయవాదుల కృతజ్ఞతలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరంతరం న్యాయ పరిరక్షణ కోసం కృషి చేసే న్యాయవాదులకు అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను ఏర్పాటు చేసే విషయమై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఫరూక్ తో చర్చలు జరిపి త్వరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి, యువనేత, టిడిపి జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు తెలిపారు. యువగళం హామీలను వరుసగా అమలు చేస్తూ న్యాయవాదుల సంక్షేమం పైన కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్న రాష్ట్ర మంత్రి లోకేష్ న్యాయవాదుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని త్వరితగతిన తీసుకురావాలని, తమ చిరకాల స్వప్నాన్ని సహకారం చేయాలని ఆయన కోరారు.

# కాట్రేనికోనలో వెంకటేశ్వర స్వామి శిలా విగ్రహ ప్రతిష్ట



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన కాట్రేనికోనలో గురువారం నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయము నందు స్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ట, గణపతి, ఆంజనేయ శిలా విగ్రహం, ఆలయ శిఖర, జీవ ధ్వజస్తంభ, గరుడ బలిపీఠ పునర్ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అన్న సమారాధన నిర్వహించారు. దర్శించుకున్న ఎమ్మెల్యేవెంకటేశ్వర స్వామి ఆలయానికి ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు విచ్చేశారు. స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని శోభాయ మానంగా తీర్చిదిద్దిన కమిటీని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ నామన రాంబాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి శ్రీనివాస్,మత్స్య శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, వాసంశెట్టి నాగ హనుమంతరావు, దండు సత్యనారాయణ రాజు, మేకల నానాజీ,మద్దిం శెట్టి శ్రీనివాసరావు, మద్దింశెట్టి రాము, గుబ్బల నాగమనేశ్వరరావు, డి.వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలియుగ దాన కర్ణుడు రాజబాబు




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణ పురపాలక సంఘ ఆవరణంలో కలియుగ దాన కర్ణుడు శ్రీ రాజా కాకర్లపూడి రామచంద్ర బహదూర్ విగ్రహావిష్కరణకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజును మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాగాపు అమ్మిరాజు వినతిపత్రం అందజేసి అనుమతి కోరారు. ఈ సందర్భంగా అమ్మిరాజు మాట్లాడుతూ కలియుగ దాన కర్ణుడిగా రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో పేరుగాంచిన శ్రీ రాజా కాకర్లపూడి రామచంద్ర బహుదూర్ వారు గతంలో ఎమ్మెల్యేగా మున్సిపల్ చైర్మన్ గా వారి కుటుంబ సభ్యులు పరిపాలించారని వారి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు దానాలు వల్లనే రామచంద్రపురం లో దళిత బహుజనుల ప్రజలు నేటికీ సుభిక్షంగా జీవిస్తున్నారని కొనియాడారు. నేడు వారి సేవలను స్మరించుకుంటూ వారి విగ్రహాన్ని పురపాలక సంఘ ఆవరణంలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించినట్లు మీడియాకు వివరించారు. ఈ యొక్కవిగ్రహావిష్కరణ స్వచ్ఛందంగా మదర్ తెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా రామచంద్రపురం ప్రజలకు అమ్మిరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు

# జనసేన యువనేత నాగేంద్ర పరామర్శ

## త్వరలో ప్రతి దుకాణదారులకు ఫైర్ సేఫ్టీ అందజేత



**ద్రాక్షారామం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రాపురం నియోజకవర్గం ద్రాక్షారామం గ్రామంలో మార్కెట్ లో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాద బాధితులను గురువారం జనసేన యువనేత ఎన్నారై డాక్టర్ దేగల నాగేంద్ర పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ తాను దుబాయిలో ఉండగా విషయం తెలిసి మనస్సు చలించిపోయిందని తన వారికి కష్టం రావడం దుఃఖాన్ని కలిగించిందని వారి కి ఏదో విధంగా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని సంకల్పంతో ఏదో చిరు సహాయం తన వంతుగా చేస్తున్నానని అన్నారు .అగ్ని ప్రమాద బాధితులకు తను అండగా ఉంటారని హామీ ఇవ్వడమే కాకుండా ఆర్థికంగా తాను ప్రకటించిన మూడు లక్షల రూపాయలను త్వరలోనే అందజేస్తానని ప్రకటించారు రైతులకు వ్యాపారస్తులకు ఎటువంటి కష్టం వచ్చినా ఆయన ముందుంటానని భరోసా ఇచ్చారు అదేవిధంగా నూతనంగా నిర్మించబోయే షాపులలో ప్రతి ఒక్కరికి ఫైర్ సేఫ్టీ కల్పించేందుకు కిట్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ కూరగాయల మార్కెట్ అధ్యక్షులు అల్లం సుబ్బారావు, మిర్చి మసాలా షాపుల అధ్యక్షులు గుండుబోగుల విజయ భాస్కర్, దునే రామ్మోహనరావు, అడపా రాంప్రసాద్, పబ్బినీడి వాసు, పడాల వెంకటకృష్ణ రెడ్డి, యాళ్ల లక్ష్మణ్, సాదా స్వరూప్, యాళ్ల శేఖర్, యాళ్ల సుధీర్, పలువురు జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

## క్షేమంగా బయటపడ్డ నూతన దంపతులు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్, మండలం బండారులంక సాయిబాబా ఆలయం సమీపంలో గురువారం రాత్రి అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నూతన దంపతులు సహా కారులో ఉన్నవారు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ నెల 1న వివాహం చేసుకున్న నూతన దంపతులు దుళ్ల గ్రామం నుంచి అమలాపురం వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారు బలంగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం దెబ్బతిని విద్యుత్ తీగలు నేలపై పడిపోయాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


విశ్వం వాయిస్ / విశ్వం VOICE TV

మా 'విశ్వం వాయిస్' వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి!
నిజాయితీ గల వార్తలు.. నిరంతర అప్‌డేట్స్!
- బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్
- రోజువారీ తెలుగు దినపత్రిక PDF
- అంతర్జాతీయ, జాతీయ వార్తలు
- విశ్లేషణాత్మక కథనాలు

VISWAM VOICE BREAKING NEWS
WhatsApp channel

మీ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి గ్రూపులో చేరండి

JOIN NOW

లింక్ ద్వారా కూడా జాయిన్ అవ్వండి:
https://whatsapp.com/channel/0029Va7zLL1E50Uhr9gpAR1E

మాతో పాటు మరిన్ని వార్తలు మరియు తాజా అప్‌డేట్స్ తెలుసుకోండి.

విశ్వ వాయిస్ తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శుక్రవారం, 03 జులై 2026
www.viswamvoice.com



### ఏ.వేమవరంలో

# వీబీజీ రామ్-జీ పథకం ప్రారంభం

## 125 రోజుల ఉపాధికి చట్టబద్ద హామీ : జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గతంలోని ఉపాధి హామీ పథకాన్ని సవరించి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీజీ రామ్-జీ) గ్రామీణ్ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. రూరల్ మండలం ఏ. వేమవరంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలిసి మొక్కలు నాటి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రెండు దశాబ్దాలుగా అమలులో ఉన్న నరేగా చట్టానికి బదులుగా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టం జూలై 1, 2026 నుంచి దేశవ్యాప్తంగా అమలవుతోందని చెప్పారు. పథకం ప్రారంభంలో భాగంగా కాలువ పూడికతీత పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ పనిచేస్తున్న సుమారు 70 మంది కూలీలతో ముఖాముఖి మాట్లాడారు. ఫేస్ రికగ్నిషన్ ఆధారిత హాజరు నమోదు విధానం అమలు తీరును తెలుసుకుని, ఈ విధానం పారదర్శకతను పెంచి కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా దోహదపడుతుందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీల దినసరి వేతనాన్ని రూ.307 నుంచి రూ.312కు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో సగటు వేతనం రూ.296గా ఉండటం రాష్ట్రంలో రెండో అత్యధికమని పేర్కొన్నారు. ప్రభుత్వం కూలీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల అవసరాలను బట్టి లేబర్, మెటీరియల్ కాంపోనెంట్ల నిష్పత్తిని నిర్ణయిస్తారని చెప్పారు. కొత్త చట్టం ప్రకారం ప్రతి అర్హత కలిగిన గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 125 రోజుల ఉపాధిని చట్టబద్ధంగా హామీ ఇస్తారని వివరించారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు వ్యవసాయ పనులకు ప్రాధాన్యం ఇవ్వడంతో రైతులకు, కూలీలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మిగిలిన రోజుల్లో పథకం పనులు కొనసాగుతాయని చెప్పారు. గతంలో మాదిరిగానే షెల్ఫ్ ఆఫ్ వర్క్స్‌ను ముందుగానే సిద్ధం చేసి, పని కోరిన వారికి చట్ట ప్రకారం పనులు కల్పిస్తారని, పనులు పూర్తయిన 14 రోజుల్లోపు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జాబ్ కార్డులను గ్యారెంటీ కార్డులుగా మార్చుకోవాలని సూచించారు. పథకం ద్వారా గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. నీటి భద్రత, చెరువులు, కాలువల అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధికి అవసరమైన సదుపాయాలు, వాతావరణ మార్పులను తట్టుకునే పనులకు ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించారు. అవినీతిని అరికట్టేందుకు ఫేస్ అథెంటికేషన్ ఆధారిత హాజరు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కూలీల ఖాతాల్లో నేరుగా వేతనాలు జమ చేయడంతో పాటు డిజిటల్ పర్యవేక్షణను అమలు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ గ్రామాల అవసరాలకు అనుగుణంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ రూపొందించి పనులు కేటాయిస్తామని తెలిపారు. పాత నరేగా జాబ్ కార్డుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ-కేవైసీ పూర్తి చేసిన కార్డులు కొత్త కార్డులు జారీ అయ్యే వరకు చెల్లుబాటు అవుతాయని, పనులు నిరంతరాయంగా కొనసాగుతాయని చెప్పారు. ఈ మార్పులతో గ్రామీణ కూలీలకు ఎక్కువ రోజుల ఉపాధి లభించడంతో పాటు గ్రామాల్లో నాణ్యమైన రహదారులు, చెరువులు వంటి శాశ్వత ఆస్తులు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడి స్వామినాయుడు, గ్రామ పెద్దలు, డ్వామా పీడీ జి.ఎస్. రామ్‌గోపాల్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై

# రాజకీయ పార్టీల వైఖరిని స్పష్టం చేయాలి

## మాజీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇవ్వాలా వద్దాఅనే విషయంపై కేంద్రం అనుచరిస్తున్న విధానంపై ఇప్పటికే వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశారని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యుడు, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత పిల్లి సుభాష్‌చంద్రబోస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని గాంధీపేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలోని ఏ పౌరుడైనా తాను ఇష్టమైన మతంలో కొనసాగే హక్కును కల్పించిందన్నారు. రిజర్వేషన్లు అనేవి కులం, మతంగా కాకుండా ఎక్కడైతే అర్థిక, విద్యా అసమానతలు ఉంటాయో వారికి ఖచ్చితంగా రిజర్వేషన్లు అమలు చేయాలని రాజ్యాంగం పొందుపర్చిందనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు గుర్తు చేయసుకోవాలని బోస్ అన్నారు. మత స్వేచ్ఛ అనే భారత పౌరుడి ప్రాథమిక హక్కును కాలరాసే కుట్రను కేంద్ర ప్రభుత్వం అనుచరిస్తుంటే రాష్ట్రంలోని టీడీపీ ఇతర పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. మతం మారినంత మాత్రాన పేదరికంలో ఉన్నవారి ఆర్థిక స్థోమత గానీ సామాజిక హోదాలు కానీ మారవని, మత స్వేచ్ఛ అనేది రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కు అని వాటిని ఉల్లంఘిస్తే చూస్తు ఊరుకోమని బోస్ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేసి తద్వారా దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల పేరుతో చట్టసభల్లో వారికి ప్రాధాన్యత లేకుండా చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. వీటన్నింటిపైనా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు తమ నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వైఎస్ఆర్ సీపీ బృందం రిజర్వేషన్లకు, మతాలకు మధ్య ముడిపెట్టడం సరికాదని తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వం నియమించిన బాలకృష్ణన్ కమీషన్‌కు వినతి పత్రం ఇవ్వటం జరిగిందన్నారు. దళిత క్రైస్తవులు రిజర్వేషన్లను తొలగించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 9లో పెట్టి కోర్టులకు కూడా వెళ్లనీయకుండా చేసే అలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని తెలుస్తుందని కానీ దేశ పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తే తాము చూస్తు ఊరుకోమని గతంలోనే సుప్రీం కోర్టు తీర్పు నిచ్చిందని, ప్రాథమిక హక్కుకు భంగం కలిగితే సుప్రీం కోర్టు తలుపు తట్టవచ్చునని లేదా సుమోటా కూడా దానిపై విచారణ చేసే అధికారం ఉందని చెప్పిన విషయాన్ని ప్రతీరాజకీయ పార్టీ గుర్తెరగాలని బోస్ స్పష్టం చేశారు. ఇప్పటికైన రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై తమ తమ వైఖరిలను తెలియజేసి దానిని అడ్డుకేనే ప్రయత్నం చేయాలని మాజీ ఎంపీ బోస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే దాట్ల

## రైతులకు రాజముద్రతో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**ముమ్మిడివరం, విశ్వ వాయిస్ న్యూస్ :** గాడిలంక గ్రామంలో 293 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు అందజేశారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు హాజరై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా 293 మంది రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు శాశ్వత భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రీ-సర్వే ప్రక్రియలో అనేక తప్పిదాలు చోటుచేసుకోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పాసుపుస్తకాలు భవిష్యత్తులో భూ హక్కుల నిర్ధారణకు కీలక ఆధారాలుగా నిలుస్తాయన్నారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకాల కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం గ్రామాలకే సేవలను చేరువ చేస్తూ రైతులకు సులభంగా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి రైతుకు చట్టబద్ధమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా బండారులంక



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామానికి చెందిన పిచ్చిక సత్యనారాయణ పక్షవాతంతో బాధ పడుతూ అకస్మాత్తుగా గుండె పోటుతో ఇటీవల మృతి చెందారు. తల్లి మానసిక దివ్యాంగురాలు కావడంతో వారి ముగ్గురి ఆడ బిడ్డల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.ఆ ఆడ బిడ్డలకు మేము సైతం అండగా ఉంటామని బండారులంక గ్రామానికి చెందిన శ్రీ శ్రీనివాస అన్నదాన సేవా సమితి, శ్రీ శ్రీనివాస బాలమిత్రు సంఘం ప్రతినిధులు ముందుకు వచ్చి గురువారం రూ.12 వేలు ఆర్థిక సాయం అందించారు. శ్రీ శ్రీనివాస బాలమిత్ర సంఘం అధ్యక్షుడు చింతపట్ల బాబు ఆధ్వర్యంలో బట్టా లక్ష్మీ,బాసిన పద్మావతి, బాసిన సుజాత, బిళ్ళ విశ్వేశ్వరరావు, లక్కింశెట్టి ఫణిరాజు, అంకం గిరి మహేశ్వరరావు, స్థానిక చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు ములికి విఘ్నేశ్వరుడు పాల్గొన్నారు.

### "వీబీజీ రామ్-జీ" పథకాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**ఐ.పోలవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఐ.పోలవరం మండలం కొమరగిరి గ్రామంలో వీబీజీ రామ్-జీ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రామ్-జీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల వరకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ అనుకూల పనులకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పథకం గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపునిస్తూ, గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి వీబీజీ రామ్ జీ సరికొత్త వారధి



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ అభివృద్ధికి విబిజి రాంజీ పథకం దోహదపడుతుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిన వీబీజీ రామ్ జీ పథకం ప్రారంభ కార్యక్రమం కాట్రేనికోనమండల పరిషత్ కార్యాలయంలో గురువారంఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడం, మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం వీబీజీ రామ్ జీ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. గ్రామాల్లో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఈ పథకం ద్వారా అధిక ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు.కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ అభివృద్ధిని ప్రధాన ఎజెండాగా తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాయని స్పష్టం చేశారు. గ్రామాల స్వరూపం మార్చేందుకు ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి రాజేశ్వరరావు, నాయకులు, జిల్లా టిడిపి అధ్యక్షులు గుర్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, ముమ్మిడివరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఓగూరు భాగ్యశ్రీ, ఆకాశం శ్రీనివాస్, చెల్లి సురేష్, బండారు ఏసు, దాట్ల పవన్, వంగ దుర్గ బాబు, తదితరులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై

# అనుచిత వ్యాఖ్యలు తగదు




**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బొజ్జ ఐశ్వర్యపై తగిన చర్యలు తీసుకోవాలి అని జనసేన నాయకులు డిమాండ్ చేస్తున్నారు, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకులును అసభ్య పదజాలం తో దూషించడం సరికాదని అన్నారు ఆమె చేసిన వ్యాఖ్యలకు ఖండిస్తు ఆమెపై వ్యతిరేకంగా జనసేన నాయకులు నినాదాలు చేస్తూ కాట్రేనికోన పోలీస్ స్టేషన్ వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రాపచింతలపూడిలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రాప చింతలపూడిలో ఈదురు గాలులకు విద్యుత్ స్తంభం నేలకొరిగింది. దీనివల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్తంభం శిథిలావస్థలో ఉందని గతంలోనే ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

# వీజీబీ రామ్ జీ పథకాన్ని ప్రారంభించిన బండారు బండారు

## ఈ పథకంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట: ఎమ్మెల్యే




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం కేతరాజు పల్లిలో వీజీబీ రామ్ జీ పథకాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. గ్రామీణ పేదలకు ప్రతీ ఒక్కరికీ 125 రోజుల పాటు పని కల్పించడంతో పాటు పల్లెలకు దీర్ఘకాలిక ఆస్తులను సృష్టించేందుకు కేంద్రం తీసుకొచ్చిన వీజీబీ రామ్ జీ పథకం అద్భుతమైనదని ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు. రావులపాలెం మండలం కేతరాజుపల్లెలో ఉపాధి కూలీలతో కలిసి ఈ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వారితో కలిసి కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో గతంలో ఉండే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు తీసుకువచ్చి వీజీ రామ్ జీ పథకంగా రూపొందించిందన్నారు. ఈ పథకంలో కూలీలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కనీస వేతనం రూ.300పైన ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. మన రాష్ట్రంలో రోజువారీ కూలీ రూ.307 నుంచి రూ.312కు పెరుగుతుందన్నారు. వ్యవసాయ పనిదినాల్లో కూలీలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. పనిరోజులు పెంచడం,జీతాలు పెంచడంతో పాటు గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, ప్రభుత్వస్కూలు బిల్డింగుల నిర్మాణం, ఆసుపత్రుల నిర్మాణం మొదలైన పనులు కూడా చేర్చారు. వ్యవసాయానికి ఉపయోగపడేలా కాలువల బాగుచెయ్యడం వంటివి చేర్చారన్నారు. ఉపాధి, మౌలిక వసతుల కల్పన, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయంలో కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు, కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులు ఈ పథకానికి వినియోగించేలా మార్పులు జరిగాయన్నారు. మన కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి ఉపయోగపడే జలసంరక్షణ, మౌలికవసతుల కల్పనకు ఈ పథకం వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో 10 కూలీ మహిళలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ
జిల్లా ఎడిషన్
శుక్రవారం, 03 జూలై 2026
www.viswamvoice.com


### కూటమి ప్రభుత్వంతోనే

# 'వికసిత్ భారత్' సాకారం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్రాల్లోని కూటమి ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబాలు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం రూరల్ మండల పరిధిలోని ఇంద్రపాలెం, చీడిగ గ్రామాలకు చెందిన ఉపాధి హామీ పథకానికి సంబంధించిన మహిళలు నిర్వహిస్తున్న పనుల వద్దకు వారు స్వయంగా వెళ్లారు. అక్కడ కూలీలతో నేరుగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని వారు కొనియాడారు. ?ఈ సందర్భంగా మహిళా కూలీలతో వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి కోసం 'వికసిత్ భారత్ - జై రామ్ జీ' కార్యక్రమం ద్వారా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని దినాలను 125 రోజులకు పెంచి వేతన భద్రత కల్పిస్తున్నామని, అలాగే నిరుద్యోగులకు అండగా ఉండేందుకు శక్తివంతమైన నిరుద్యోగ భృతిని ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. పథకాల అమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ నిర్ణీత సమయంలోనే చెల్లింపులు జరిగేలా, ఒకవేళ ఆలస్యమైతే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామ సభల ద్వారా 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (విజిపిపి)'ను రూపొందించి, అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను దీనికి అనుసంధానం చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ గ్రామీణ వ్యవస్థలను మరింత శక్తివంతం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. మెరుగైన హామీలు, దృఢమైన నిబద్ధత, సమర్థవంతమైన పాలన ద్వారానే నిజమైన 'వికసిత్ భారత్' సాకారమవుతుందని, ప్రజలందరూ ఈ ప్రగతి ప్రస్థానంలో భాగస్వాములు కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డిపట్ల అప్పారావు, గవర శ్రీరాములు, మాసుమేను శ్రీరాములు, మాసుమేను గంగయ్య, రాయుడు శ్రీను, పితాని అప్పన్న, మహేష్, గుత్తుల రామలింగేశ్వరరావు, కొండా వినయక్, పెంకే సత్యనారాయణ, రామకృష్ణ, వాసంశెట్టి రాంబాబు, పారిపూడి శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

### దళిత ముసుగు నాయకులపై

# మండి పడ్డ మెండు గోవిందు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే దళిత సమాజం సహించదని కరప మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెండు గోవిందు హెచ్చరించారు. మండల కేంద్రమైన కరపలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో మెండు గోవిందు మాట్లాడుతూ.. సోషల్ యాక్టివిస్ట్ పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న బొజ్జా ఐశ్వర్య అనే మహిళ.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజులపై అసభ్యకరంగా, అనుచితంగా వ్యాఖ్యలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బొజ్జా అనే ఇంటి పేరును వాడుకుంటూ మహనీయుల పరువు ప్రతిష్టలను ఆమె బజారున పడేస్తోందని, సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. దళిత జాతికి చెందిన ఓ మహిళ ఇంత దిగజారి మాట్లాడటం వల్ల తమ జాతి తలదించుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకవచనంతో పిలవడం, నోటికొచ్చినట్లు వాగడం దారుణమని, ఐశ్వర్య వెనుక ఉండి ఎవరు ఈ రాజకీయాలు నడిపిస్తున్నారో, ఎవరి అండతో ఇలా రెచ్చిపోతుందో ప్రజలందరికీ తెలుసన్నారు. గతంలో అమలాపురం శాసనసభ్యులు ఐతబత్తుల ఆనందరావుపై కూడా ఆమె ఇలాగే అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. దళితుల పేర్లు చెప్పుకొని ఐశ్వర్య రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులకు ఎంతో మేలు జరుగుతోందని, ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా కొందరు చేస్తున్న కుట్రల్లో ఆమె భాగస్వామిగా మారిందని విమర్శించారు. పవన్ కళ్యాణ్‌ను ఈకా, ఎంటికా అంటూ మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని, ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా మెండు గోవిందు హెచ్చరించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సాంకేతికతతో దూసుకుపోతుంటే, ఆ ప్రజాదరణను ఓర్వలేక వైఎస్సార్‌సీపీ కోవర్టులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కొందరు దళిత క్రైస్తవ సభల పేరిట ముసుగులు ధరించి రాజకీయ లబ్ధి కోసం చూస్తున్నారని, మరికొందరు డబ్బులకు ఆశపడి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్, వీధి సుబ్రహ్మణ్యం వంటి దళితులపై దౌర్జన్యాలు జరిగినప్పుడు మాట్లాడని వీరు, ఇప్పుడు కేవలం ప్యాకేజీల కోసం కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి ఇటువంటి కుయుక్తులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాజకీయ నాయకులు వేరని, అంబేద్కర్ వేరని స్పష్టం చేశారు. మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్లే ఈ రోజు సమాజంలో స్వేచ్ఛా వాతావరణం ఉందని, అటువంటి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు. కూటమి ప్రభుత్వంపై కొందరు అనవసరంగా అరాచకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్యాకేజీలు వస్తే తీసుకోవాలి తప్ప, ఇలాంటి డ్రామాలు నడిపితే దళితులంతా ఏకమై తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇటువంటి డ్రామాలను కట్టిపెట్టాలని, లేదంటే భవిష్యత్తులో ఏ మూలన ఉంటారో చూసుకోవాలని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెండు గోవిందు, మండల అధ్యక్షులు బండారు మురళి, ఎస్సీ సెల్ నాయకులు మోకన అశోక్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు, జిల్లా ఫుడ్ కార్పొరేషన్ నెంబర్ చెప్పరా ఇమ్మానీలు, టిడిపి సీనియర్ నాయకులు పులపకూర శుభమహేష్, జనసేన నాయకులు యదాల రామకృష్ణ,జిల్లెల్ల ప్రసాద్, జల్లా శివకుమార్దు,గ్గాప్రసాద్ యండమూరి సర్పంచ్ మారెళ్ళ శివ, టిడిపి నాయకులు గుండ్రపు రాజేష్,పులిదిండి రాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి విబీ-జీ రామ్ జీ పథకం మైలురాయి

**125 రోజుల ఉపాధి హామీతో కూలీల సంక్షేమానికి భరోసా**

**కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, ఎంపీడీవో పద్మజ్యోతి**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు శాశ్వత మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (వి.బి.జి. రామ్-జి)' పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఎంపీడీవో పద్మజ్యోతి తెలిపారు. గురువారం రామచంద్రపురం మండలం ఉండూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఇరువురు సంయుక్తంగా మొక్కలు నాటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సవరించి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (వి.బి.జి. రామ్-జి)గా కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు. జూలై 1, 2026 నుంచి ఈ నూతన చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల ఉపాధికి చట్టబద్ధమైన హామీ కల్పిస్తుందని తెలిపారు. గతంలో కేవలం గుంతలు తవ్వే పనులకే పరిమితమైన విధానానికి బదులుగా గ్రామాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల సృష్టిపై ఈ పథకం ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. నీటి భద్రత, చెరువులు, కాలువల అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి వృద్ధి, వాతావరణ మార్పులను తట్టుకునే పనులకు ప్రాధాన్యం ఇస్తారని వివరించారు. ఎంపీడీవో పద్మజ్యోతి మాట్లాడుతూ పథకంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఫేస్ రికగ్నిషన్ ఆధారిత హాజరు విధానం, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కూలీల ఖాతాల్లోకి నేరుగా వేతనాలు జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీల దినసరి వేతనాన్ని రూ.307 నుంచి రూ.312 కు పెంచినట్లు చెప్పారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని 60 రోజుల పాటు వ్యవసాయ పనులకు అవకాశం కల్పిస్తూ మిగిలిన రోజుల్లో ఇతర అభివృద్ధి పనులు చేపడతారని వివరించారు. దీంతో రైతులకు, కూలీలకు సమానంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. గ్రామాల్లో అవసరమైన పనులను ముందుగానే గుర్తించి, పనులు కోరిన ప్రతి అర్హుడికి చట్టం ప్రకారం ఉపాధి కల్పించి, పనులు పూర్తయిన 14 రోజుల్లోగా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జాబ్ కార్డులను గ్యారెంటీ కార్డులుగా మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఈ పథకం గ్రామీణాభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని, నాణ్యమైన రహదారులు, చెరువులు, కాలువలు వంటి శాశ్వత ఆస్తుల నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం సబ్ డివిజన్‌లో సెక్షన్-30 అమలు




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జూలై 1 నుంచి జూలై 31, 2026 వరకు సెక్షన్-30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఇంఛార్జి డీఎస్పీ ఎస్.మురళీమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదేశాలు అమలాపురం టౌన్, అల్లవరం, అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో అమలులో ఉంటాయని పేర్కొన్నారు. సెక్షన్-30 అమల్లో ఉన్న నేపథ్యంలో ముందస్తు పోలీసు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు ముందుగానే అమలాపురం సబ్ డివిజన్ ఎస్‌డీపీఓ కార్యాలయం నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ ఈ ఆదేశాలను పాటించి, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని ఐ/సీ డీఎస్పీ ఎస్. మురళీమోహన్ విజ్ఞప్తి చేశారు.

### రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ సంయుక్త ఆధ్వర్యంలో 'పర్సనాలిటీ డెవలప్మెంట్ అండ్ కెరీర్ గైడెన్స్' అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.చిట్టిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ప్రస్తుత విద్యావ్యవస్థలో అవసరమైన అనేక రకాల నైపుణ్యాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం సెట్‌రాజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్.ఎస్.ఆర్. జగన్నాధ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డిగ్రీతో పాటు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ఏ విధంగా రాణించాలనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేకేసీ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సహజాది బేగం, తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎన్. సుజాత, డాక్టర్ కే. శ్రీదేవి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎన్.వి. రమణ, ఎకనామిక్స్ అధ్యాపకులు బి. రవి కుమార్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన అంగన్‌వాడీ

## సహాయకుల ఎంపిక ఇంటర్వ్యూలు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రాపురం రెవెన్యూ డివిజన్ పరిధి లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద రామచంద్రాపురం, కె.గంగవరం మండలాల్లో ఖాళీగా ఉన్న 12 అంగన్వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి సంబంధించి మౌఖిక ఇంటర్వ్యూలు అత్యంత పారదర్శకంగా ప్రశాంతమైన వాతావరణంలో ముగిశాయి. రామచంద్రాపురంలోని గౌరవనీయులైన రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో అధికారులు ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. జిల్లా అంగన్వాడీ నియామక కమిటీ సభ్యులైన రామచంద్రాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి, ద్రాక్షారామం పీహెచ్‌సీ వైద్యాధికారి మరియు రామచంద్రాపురం సి.డి.పి.ఓ గారి పర్యవేక్షణలో ఈ ఇంటర్వ్యూలు సక్రమంగా జరిగాయి. మొత్తం 12 అంగన్వాడీ సహాయక పోస్టులకు గాను, అర్హత కలిగిన 33 మంది దరఖాస్తుదారులు ఈ మౌఖిక ఇంటర్వ్యూలకు హాజరయ్యారని సంబంధిత అధికారులు ఒక పత్రికా ప్రకటనలో సవివరంగా తెలియజేశారు. నిబంధనల ప్రకారం పూర్తి వివరాలను పరిశీలించి అర్హులైన వారిని ఈ పోస్టులకు ఎంపిక చేయనున్నారు.

### గోడిలంక, యెంట్రుకోన రైతులకు నూతన పట్టాదారు

## పాస్ పుస్తకాల పంపిణీ

### ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో భూ యజమానుల ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తూ, ఎన్నికల హామీ మేరకు అధికారిక రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని కూటమి ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా అల్లవరం మండలంలోని గోడిలంక, యెంట్రుకోన గ్రామాల్లో రీసర్వే పూర్తయిన రైతులకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గురువారం నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలపై వ్యక్తిగత ఫోటోలు ముద్రించారని, ప్రస్తుతం ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను అందిస్తూ రైతులకు గౌరవం కల్పించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వల్ల భూముల అసలు పత్రాలపై అనేక సందేహాలు ఏర్పడ్డాయని, కూటమి ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు పాత విధానంలోనే ఒరిజినల్ డాక్యుమెంట్లు అందేలా జీవో జారీ చేసిందని తెలిపారు. దీంతో భూ యజమానుల హక్కులకు మరింత రక్షణ లభించిందని చెప్పారు. గత ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేసిన ఆయన, ప్రజలు వాస్తవాలను గుర్తించి గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీని 11 శాసనసభ స్థానాలకు మాత్రమే పరిమితం చేశారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు భూమికి, ప్రతి సామాన్యుడి ఆస్తికి పూర్తి రక్షణ ఉంటుందని, గోడిలంక, యెంట్రుకోన గ్రామాల్లో అర్హులైన రైతులందరికీ నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గోడిలంక, యెంట్రుకోన గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**ఆర్డీవో సరళావతి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం భీమక్రోసుపాలెంలో రైతులకు రాజముద్రతో కూడిన 775 నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఆర్డీవో సరళావతి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ (రాజముద్ర) కార్యక్రమం ద్వారా భూ యాజమాన్య హక్కులకు మరింత భద్రత కల్పించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న అనేక భూ సమస్యలను కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తోందన్నారు. రైతుల ఫిర్యాదులను పారదర్శకంగా పరిశీలించి నిజమైన హక్కుదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించడం ద్వారా వారి భూ హక్కులకు పూర్తి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. భూమికి సంబంధించిన వివాదాలు, రికార్డుల సమస్యలు, యాజమాన్య లోపాలను దశలవారీగా పరిష్కరిస్తూ రైతులకు శాశ్వత భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. ఆర్డీవో సరళావతి మాట్లాడుతూ రైతుల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట రీ-సర్వే నిర్వహించి, అన్ని వివరాలు ధృవీకరించిన అనంతరం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల భూ యాజమాన్యానికి స్పష్టత రావడంతో పాటు భవిష్యత్తులో వివాదాలకు కూడా అడ్డుకట్ట పడుతుందన్నారు. రైతులకు పాస్ పుస్తకాలను అందజేసి, భూ హక్కుల పరిరక్షణపై అధికారులు అవగాహన కల్పించారు. రైతులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పాస్ పుస్తకాలు అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బండి మృత్యుంజయరావు, డిప్యూటీ తాసిల్దార్ హరి ప్రసాద్, సర్వేయర్ గంగ, ఇతర అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీల సంక్షేమమే ధ్యేయం.. వీబీజీ రామ్-జీతో ముందడుగు

**ఏ.వేమవరంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా పథకం ప్రారంభం**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల విస్తరణతో పాటు శాశ్వత మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీజీ రామ్-జీ) గ్రామీణ పథకాన్ని జిల్లాలో ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం రూరల్ మండలం ఏ.వేమవరం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఆనందరావుతో కలిసి మొక్కలు నాటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సవరించి కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి 125 రోజుల ఉపాధికి చట్టబద్ధ హామీ కల్పిస్తామని చెప్పారు.కాలువ పూడికతీత పనులు నిర్వహిస్తున్న ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ పనిచేస్తున్న సుమారు 70 మంది కూలీలతో ముఖాముఖి మాట్లాడారు. ఫేస్ రికగ్నిషన్ ఆధారిత హాజరు నమోదు విధానం, సకాలంలో వేతనాల చెల్లింపు, పారదర్శకత వంటి అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీల దినసరి వేతనాన్ని రూ.307 నుంచి రూ.312కు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో సగటు వేతనం రూ.296గా ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా ఏడాదిలో గరిష్టంగా 60 రోజుల పాటు వ్యవసాయ పనులకు అవకాశం కల్పిస్తారని, మిగిలిన కాలంలో పథకం కింద ఉపాధి పనులు కొనసాగుతాయని వివరించారు. గతంలో మాదిరిగానే పనులు కోరిన వారికి చట్ట ప్రకారం పని కల్పించి, పని పూర్తయిన 14 రోజుల్లోపు వేతనాలు చెల్లిస్తామని తెలిపారు. పాత జాబ్ కార్డులను గ్యారెంటీ కార్డులుగా మార్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గ్రామాల అవసరాలకు అనుగుణంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించి పనులను చేపడతామన్నారు. పాత నరేగా జాబ్ కార్డుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ-కేవైసీ పూర్తయిన కార్డులు కొత్త కార్డులు జారీ అయ్యే వరకు చెల్లుబాటు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డ్వామా పీడీ జి.ఎస్. రామ్‌గోపాల్, గ్రామ పెద్దలు లింగోలు పండు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఈఏపిసెట్‌లో అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించిన మోడరన్ విద్యార్థులు




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ప్రకటించిన ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో మోడరన్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించినట్లు మోడరన్ కాలేజీ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి విభాగాల్లో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారని పేర్కొన్నారు. షేక్ అహ్మద్ అశ్వక్ 310,కె. గీతాశ్రీ 1062,జి. పూజిత 2438,పి. వి. వి.ఎస్. ఎస్. ఎస్. సంజన 2875,ఎ. మనోజ్ 5952,సి. హెచ్. భాగ్యశ్రీ 7359,ఎన్. రఘువెంకట్ 9829,కె. హారిక 10086,పి. ఝాన్సీ వైష్ణవి దుర్గ 10935 స్టేట్ ర్యాంక్స్ సాధించినట్లు రావు పేర్కొన్నారు. అలాగే 25 వేలలోపు స్టేట్ ర్యాంకులను 36 మంది విద్యార్థులు సాధించినట్లు ఆయన తెలిపారు.తమ జూనియర్ కాలేజీ నందు అకాడమిక్ ప్రోగ్రాంతో పాటు కాంపిటేటివ్ కోచింగ్ కి అధిక ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మోడరన్ అధినేత జి.వి.రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

శుక్రవారం, 03 జూలై 2026
www.viswamvoice.com





## ఆర్యాపురం బ్యాంకు ఖాతాదారులకు

# మరింత మెరుగైన సేవలు

### లాభాల బాటలో ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. బ్రాంచ్లతో లాభాలతో దూసుకుపోతుందని ఆ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు అన్నారు. స్థానిక ఆర్యాపురం బ్యాంకు మెయిన్ బ్రాంచ్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పాలకవర్గమంతా బ్యాంకు సమగ్ర అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందుకు సా గ ం త ు న్నా వ ం న్నా ర ం. పాలకవర్గసభ్యులుగా తాము పదవీ బాధ్యతలు చేపట్టి జూన్ 30 నాటికి రెండేళ్లు పూర్తయిందని, బ్యాంకులో సాధించిన ప్రగతిని వివరించారు. ఆర్బిఐ గత 2020 నవంబర్ 5 నుండి బ్యాంకు పై శావ్ ఆంక్షలను విధించిందని, నాటి నుండి సంవత్సరాల కాల పరిమితికి పైగా తద్వారా బ్యాంకు అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ సంవత్సరం బ్యాంకు సిబ్బంది, పాలకవర్గ సభ్యుల కృషితో ఎన్పీఏ రికవరీ చేయుట ద్వారా అమలులో ఉన్న శావ్ ఆంక్షలను ఈ సంవత్సరం మే 5న ఆర్బిఐ ఎత్తివేయుట జరిగిందన్నారు. కస్టమర్స్ డేటా మరింత సురక్షితంగా, సైబర్ నేరాలకు అవకాశం లేకుండా ఉంటుందని తెలియజేసారు. బ్యాంకు కస్టమర్స్ సౌకర్యార్థం తాడేపల్లిగూడెం బ్రాంచిని ఈ నెల 18న నూతన ప్రెమిసెస్కు మార్పుచేస్తున్నామన్నారు.

**రెండేళ్లలోనే రూ.26.59 కోట్ల నికర లాభం**

ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చరిత్రలో మరో స్వర్ణ అధ్యాయం వరుసగా రెండు ఆర్థిక సంవత్సరాలలో విశేష ప్రగతిని సాధించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.12.54 కోట్ల నికర లాభం, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.14.05 కోట్ల నికర లాభం సాధించామని చైర్మన్ చల్లా శంకర్రావు తెలిపారు. ఈ రెండు ఆర్థిక సంవత్సరాలలో కలిపి మొత్తం రూ.26,59 కోట్ల నికర లాభాన్ని సాధించడం బ్యాంకు చరిత్రలో ఒక విశిష్టమైలురాయిగా నిలిచిందన్నారు. సభ్యుల విశ్వాసం, డిపాజిటర్ల ఆదరణ, ఖాతాదారుల సహకారం, ఉద్యోగుల అంకితభావం, సమర్థవంతమైన పాలకవర్గ నాయకత్వం ఫలితంగానే ఈ అరుదైన ఘనత సాధ్యమైందన్నారు. రూ.26.59 కోట్ల నికర లాభంతో ఆర్యాపురం బ్యాంక్ మరో విజయగాధను సృష్టించిందని, బ్యాంకు గ్రాస్ ప్రాఫిట్ 2024-25నకు రూ.31.55 కోట్లు, 25-2026నకు రూ. 35.00 కోట్లు వచ్చిందని తద్వారా రూ.3.45 కోట్లు పెరిగిందన్నారు.

**బిజినెస్ ఫర్ ఎంప్లాయ్ రూ.1.39 కోట్లు**

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్లో ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ, ఒక్కో ఉద్యోగిపై సగటున రూ.1.39 కోట్ల వ్యాపారాన్ని నమోదు చేయడం బ్యాంకు కార్యనిర్వహణ సామర్థ్యానికి, ఉద్యోగుల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిందని చైర్మన్ చల్లా శంకర్రావు వివరించారు. సాంకేతికత, సమర్థవంతమైన నిర్వహణ, సభ్యులు, ఖాతాదారుల విశ్వాసంతో బ్యాంకు ఉద్యోగులు అత్యుత్తమ పనితీరును కనబరిచి, ఉత్కృష్టతతో విశేష ఫలితాలను సాధించామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు 5.30 కోట్లు ఇన్కమ్ టాక్స్ చెల్లించామని, తమ పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టిన 2024 జులై 23 నాటికీ లోన్లు రూ.403.04 కోట్లు నుండి 2026 జూన్ నాటికి రూ.590.58 కోట్లకు అనగా రూ.187.54 కోట్లు (46.50% గ్రోత్) లోన్లు పెంచుట జరిగిందని ఆయన అన్నారు. బ్యాంకు సి.డి రేషియోను 81.11%కు చేర్చి బ్యాంకుకు లాభాలు ఎక్కువగా సమకూర్చడం జరుగుతుందన్నారు. 2024 జులై 23 నాటికి ఉన్న సి.డి. రేషియో డిపాజిట్లలో అప్పుల శాతం 59.41% నుండి 81.11% 5 ? 21.70% 2.

**పెరిగిన డిపాజిట్లు**

తాము పదవీ బాధ్యతలు చేపట్టిన 2024 జులై 23 నాటికి డిపాజిట్లు రూ.678.41 కోట్ల నుండి 2026 మే 31 నాటికి రూ.728.12 కోట్లకు అంటే రూ.49.71 కోట్లు డిపాజిట్లను పెంచడం జరిగిందని చల్లా శంకర్రావు వివరించారు.

**ఎన్పీఏ రికవరీ**

రూ.100 కోట్ల పైబడి ఎన్పిఏ లోన్లు రికవరీ చేసి ఎన్పిఏ తగ్గించుట జరిగిందని, మునుపెన్నడూ లేని విధంగా గత సంవత్సరం మార్చి 31 నుండి ఈ సంవత్సరం జూన్ 30 వరకు ప్రతినెల గ్రాస్ ఎన్పీఏను 6% లోపుగా ఉంచుట జరుగుతున్నదని చైర్మన్ శంకర్రావు తెలిపారు. నేటికీ 4.24%కు, 2024 జులై 23 నాటికి ఉన్న నెట్ ఎన్పీఏ 12.84%ను నుండి 0.00%కు తగ్గించుట జరిగిందన్నారు. 2024 జులై నాటికి ఉన్న ఎన్.పి.ఎ ఖాతాలు 2745 నుండి 489కు అనగా 2256 ఎన్పీఏ ఖాతాలు తగ్గాయని, ఈ రికవరీ బ్యాంకు సిబ్బంది, పాలకవర్గ సభ్యుల కృషిచే సాధ్యమైనదని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్లు బుడ్డిగ రవి, పిల్లి శ్యామ్, తురకల నిర్మల, యెనుముల రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## మావిగన్ నినాదంతో వస్తే

# మరోసారి ప్రజాగ్రహం తప్పదు

### పిచ్చోడి చేతిలో రాయిలా జగన్ వ్యాఖ్యలు

### రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించేందుకు వైసీపీ కుట్రలు : గన్ని కృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై. ఎస్. జగన్మోహనరెడ్డి మాటలు, రాజకీయాలు చూస్తుంటే జుగుస్సాకరంగా ఉన్నాయని,రాజకీయాల్లోకి రావాలనుకునే వారికి సిగ్గుకరంగా ఉందని గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ అన్నారు.బుధవారం జగన్ నిర్వహించిన మీడియా సమావేశాన్ని గమనిస్తే పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని గన్ని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత రాజధాని అంశం అసెంబ్లీలో వచ్చినప్పుడు అమరావతిని ప్రకటించిన సందర్భంలో దానికి జగన్మోహన్ రెడ్డి సంపూర్ణమైన మద్దతును అందించారని,పైగా రాజధానికి మరి ఎక్కువ స్థలం కావాలని సూచించిన అయన అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో గంధరగోళం సృష్టించారని అన్నారు.దానికి తోడు కొత్తగా మూడు రాజధానుల నినాదాన్ని తెరపైకి తెచ్చారని, రాష్ట్రంలో అశాంతి సృష్టించారని గన్ని మండిపడ్డారు.ప్రజల్లో దానిపై తిరుగుబాటు వచ్చినా వితండ వాదాన్ని సౌత్ ఆఫ్రికాలో మూడు రాజధానులు లేవా అని వాదనలు తెచ్చారని పేర్కొన్నారు.ఇక విశాఖలో రాజధాని అంటూ హడావిడి చేసారని, కడప లుంగీ రాయుళ్ళు దిగి ప్రజలను బెదిరించి అక్కడ కబ్జాలకు కూడా పాల్పడ్డారని గుర్తు చేసారు. జగన్మోహన్ రెడ్డి వితండ బాదనలను ఎన్నికల్లో ప్రజలు తిప్పి కొట్టి 11 సీట్లకు పరిమితం చేశారని మండిపడ్డారు.ప్రజలు చీత్కరించినా ఆయన బుద్ధి మారలేదని, ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త నినాదాన్ని పలుకుతున్నారని మండిపడ్డారు. భారత దేశ మ్యాప్ లో జాతీయ రహదారిని అనుకుని ఉండే సరళరేఖలా మచిలీపట్నం,విజయవాడ, గుంటూరు ఇలా రకరకాలుగా పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని, అమరావతి రాజధానికి కేంద్రం చట్టబద్దత కల్పించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాటలు చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత లోకువ చేసేలా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు మూడు రాజధానులు వద్దని తీర్పు ఇస్తూ ప్రజలు ఎన్నికల్లో బలమైన తీర్పు ఇచ్చారని, అయినా ఇప్పుడు మళ్ళీ మావిగన్ అని మాట్లాడటం చూస్తే రాష్ట్రంలో ఆశాంతిని కలగజేసే ప్రయత్నం కాదా అని ప్రశ్నించారు.రాబోయే ఎన్నికల్లో మావిగన్ ఎజెండా తో ఎన్నికలకు వెళ్తాననడం విచిత్రంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని గన్ని అన్నారు.అమరావతి - మావిగన్ మధ్య పోటీ అంటూ ప్రాంతాల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబు ఊరుకనే జగన్మోహనరెడ్డిని సైకో అని అనలేదని,అలాంటి నాయకుడిని అనుసరించే వాళ్లు ఒక్కసారి ఆలోచించాలని, సైకో మాటలు నమ్మి ప్రజలోకి వెళ్తే మరోసారి ఛీ కొట్టడం ఖాయమని అన్నారు.ఈ మధ్యన అమరావతి పరిరక్షణ సమితి అంటూ రౌడీలను వేసుకుని వెళ్లారని,ఏ రౌడీలను వెంటబెట్టుకుని వచ్చారో అదే రౌడీలు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేశారని అన్నారు.రెండు వీడియోలను క్షుణ్ణంగా చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు.ఇలాంటి అరాచక, అశాంతిని నెలకొల్పే వారే పొరపాటున వస్తే ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏమైపోతుందో ప్రజలు ఆలోచించాలని గన్ని విజ్ఞప్తి చేశారు.

## శ్రీమిత్ర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సెలబ్రేషన్







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక పాత సోమలమ్మా గుడి రోడ్లోని స్పైన్ సెట్ ఫిజియో క్లినిక్ నందు డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ శివరావు,రెండు సార్లు బెస్ట్ డాక్టర్ గా అవార్డు పొందిన లయన్ వేణుగోపాలరావు లను సన్మానించడం జరిగింది, ప్రత్యేక అవార్డు అందుకున్న వేణు గోపాల్ పలువురికి మార్గ దర్శకులు అని అధ్యక్షులు స్వామి నాయుడు అన్నారు.ఈ కార్యక్రమములో శ్రీ మిత్ర క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రౌతుల స్వామి, ట్రెజరర్ లయన్ రవికుమారు, అడ్వకేట్ భాను,చిరంజీవి రెడ్డి, తుల్లి పద్మ, వీరాంజనేయులు, లీల శ్రీదేవి, సంతోష్, రాము,తదితరులు పాల్గొన్నారు.

## విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్లో వైద్యుల దినోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం వేడుక రాజమండ్రి దివాన్ చెరువులోని విజయభారతి చెస్ట్ ఇనిస్టిట్యూట్ లో ఘనంగా జరిగింది. విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పలమనాలజిస్ట్, విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్, విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ పల్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరి, డాక్టర్ వంశీకృష్ణ రాజు, డాక్టర్ సాజిత్ కిషన్, విజయభారతి చెస్ట్ ఇనిస్ట్యూట్ వైద్య నిపుణులు డాక్టర్ అన్వేష్, డాక్టర్ హితేష్ చెరణ్, డాక్టర్ హరీష్, డాక్టర్ భరత్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా వైద్యుల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు . విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైద్య నిపుణులు, విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పేషంట్ కి డాక్టర్ కి మధ్య సత్సంబంధాలు ఉండాలని, పేషెంట్ కోణంలోంచి సమస్యను అర్థం చేసుకొని వైద్యం చేయాలని చెప్పారు. డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరి, డాక్టర్ వంశీ కృష్ణ రాజు, డాక్టర్ హితేచరణ్, డాక్టర్ అన్వేష్ డాక్టర్ హరీష్, డాక్టర్ భరత్ బాబు, సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్, నర్సింగ్ సూపర్డెంట్ సూర్య, విజయభారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ జనరల్ మేనేజర్ పెండ్యాల కోదండరామయ్య తదితరులు మాట్లాడారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ.. 100 శాతం అసాధ్యం

### రాయవరంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ - గ్రామ పంచాయతీలకు 11 చెత్త సేకరణ రిక్షాల పంపిణీ







**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన రాయవరంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో, ఎంపీపీ నౌడు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ముందు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చేందుకు చెత్త సేకరణ కోసం ప్రభుత్వం మంజూరు చేసిన 11 ప్రత్యేక రిక్షాలను ఎమ్మెల్యే జోగేశ్వరరావు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించి సంబంధిత గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. ఈ రిక్షాల ద్వారా గ్రామాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ మరింత సమర్థవంతంగా సాగి పరిశుభ్రతకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జరిగిన సర్వసభ్య సమావేశంలో మండలంలోని వివిధ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అధికారులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఏ ప్రాంతంలోనూ అభివృద్ధి వంద శాతం పూర్తయిందని చెప్పడం సాధ్యం కాదన్నారు. ఎల్లప్పుడూ ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త పనులు, కొత్త ప్రణాళికలు రూపొందుతూనే ఉంటాయని తెలిపారు. ఒకవేళ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయినా కూడా ఇంకా చేయాల్సిన పనులు మిగిలే ఉంటాయని, అందుకే ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణలపై ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ రవికుమార్ను వివరణ కోరారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి బస్టాప్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలకు తక్షణమే స్పందించే విధంగా ఆర్టీసీ అధికారులు పనిచేయాలని అన్నారు. సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే సర్వసభ్య సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. ప్రతి శాఖ ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం పీఎం ఏజేవై పథకం ద్వారా లబ్ధి పొందిన అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో రూపొందించిన వీబీ గ్రామ్ జీ కరపత్రాలను ఆవిష్కరించి, పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖేష్-శ్రావణి నిశ్చితార్థ వేడుకకు కుడుపూడి సత్తిబాబు హాజరు

**పాయకారావుపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా పాయకారావు పేటలోని జగత అప్పారావు కళ్యాణ వేదికలో నిర్వహించిన ముఖేష్-శ్రావణిల నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాజోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కేతా వెంకటలక్ష్మి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు ముఖేష్, శ్రావణిల దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇరు కుటుంబ సభ్యులను



అభినందించి, ఈ శుభ సందర్భంలో వారికి శుభాభినందనలు తెలియజేశారు.

విశ్వం వాయిస్
ఆశీర్వదిస్తే.. అర్థయంతం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు
వాహనాల అమ్మకం
ట్యూషన్ & & విద్య
ఉద్యోగ అవకాశాలు
సర్వీసు& రిపేర్లు
ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

# రెండు సర్జరీలు.. 48 కుట్లు..

## అఖిల్ అక్కినేని మూడేళ్లు గ్యాప్ తీసుకోవడానికి కారణమిదే

సినీ వాయిస్ CINE VOICE



ఏజెంట్ సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకున్నాడు అఖిల్ అక్కినేని. దాదాపు మూడేళ్ల తర్వాత లెనిన్ అంటూ ఓ విలేజ్ లవ్ స్టోరీతో మన ముందుకొస్తున్నాడీ అక్కినేని అందగాడు. ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న అఖిల్ తన గురించి కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. అఖిల్ అక్కినేని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా లెనిన్. ఏజెంట్ తర్వాత ఏకంగా మూడేళ్లు గ్యాప్ తీసుకుని మరీ ఈ సినిమా చేశాడీ అక్కినేని అందగాడు. మురళీ కిశోర్ తెరకెక్కించిన లెనిన్ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించింది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, ట్రైలర్ కంటెంట్ మూవీపై అంచనాలు పెంచేసింది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న లెనిన్ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో చిత్ర బృందం బిజీ బిజీగా ఉంటోంది. హీరో, హీరోయిన్లు అఖిల్, భాగ్యశ్రీ బోర్సేలు కూడా చురుగ్గా ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ క్రమంలో రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూకు హాజరైన అఖిల్ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే మూడేళ్లు గ్యాప్ ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో వివరించాడు. 'ఏజెంట్' సినిమా తర్వాత వరసగా సినిమాలు చేయాలనుకున్నాను. కానీ ఆ సినిమా విడుదలైన మూడు నెలలకు ప్రమాదవశాత్తు బాత్రూంలో జారి పడ్డాను. నా చేతికి గాజు ముక్కలు బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్ర చికిత్సలు జరిగాయి. మొత్తం 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టింది. ఇలా మూడేళ్లు విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై చాలా కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను' అని అఖిల్ చెప్పుకొచ్చారు. ఇక లెనిన్ సినిమా గురించి మాట్లాడుతూ.. ' ఈ సినిమా కథ వినగానే కొత్త అనుభూతి కలిగింది. పాత్రల్లోని విభిన్న కోణాలు నన్ను ఆశ్చర్యపరిచాయి. ఇలాంటి స్టోరీతో కానీ ఈ అంశంమీద కానీ ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. అందుకే ఇలాంటి సినిమాతోనే కమ్ బ్యాక్ ఇవ్వాలని గట్టిగా నిర్ణయించుకున్నాను' అని అఖిల్ చెప్పుకొచ్చాడు.

# నన్ను ముద్దు ఈ పేర్లతో వారు మాత్రమే పిలుస్తారు..

## అసలు కథ బయటు పెట్టిన త్రిష



తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో రెండు దశాబ్దాలకు పైగా స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని సృష్టించుకున్న నటి త్రిష కృష్ణన్. వయసు నలభై దాటినా ఇప్పటికీ ఏమాత్రం తగ్గని గ్లామర్, నటనతో సీనియర్ హీరోలకే కాకుండా యువ హీరోలకు కూడా మోస్ట్ వాంటెడ్ ఆప్షన్‌గా నిలుస్తోంది. నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే త్రిష గురించి ఏ చిన్న వార్త వచ్చినా అది క్షణాల్లో నెట్టింట వైరల్ అవుతుంటుంది. అయితే, వెండితెరపై ఎంతో హుందాగా, అందంగా కనిపించే ఈ క్రేజీ హీరోయిన్ వ్యక్తిగత జీవితానికి సంబంధించి కొన్ని ఆసక్తికరమైన ముద్దుపేర్లు ఉన్నాయనే విషయం చాలా మంది అభిమానులకు తెలియదు. ఆమెను కొందరు అత్యంత ఆత్మీయులు 'హనీ' అని, మరికొందరు స్నేహితులు వింతగా 'ట్రాష్' అని పిలుస్తుంటారట. ఈ ఆసక్తికరమైన సీక్రెట్‌ను త్రిష స్వయంగా ఒక ప్రముఖ బాలీవుడ్ టాక్ షో అయిన 'ది కపిల్ శర్మ షో'లో సరదాగా పంచుకుంది. సాధారణంగా సెలబ్రిటీలకు ఇంట్లో తల్లిదండ్రులు లేదా అభిమానులు రకరకాల పేర్లు పెట్టడం చూస్తుంటాం. కానీ త్రిషను 'హనీ' అని పిలిచేది కేవలం ఒకే ఒక్క వ్యక్తి అట. ఆమె మరెవరో కాదు, త్రిషకు ప్రాణ సమానమైన ఆమె కన్నతల్లి ఉమ కృష్ణన్. చిన్నప్పటి నుండి త్రిషను ఎంతో గారాలపట్టిగా పెంచిన ఆమె తల్లి, ఇప్పటికీ ఎంతో ప్రేమతో 'హనీ' అని మాత్రమే పిలుస్తుందట. వేలాది మంది అభిమానులు తనను త్రిష అని పిలుస్తున్నా, అమ్మ నోటి నుండి వచ్చే ఆ 'హనీ' అనే పిలుపు తనకు ఎంతో ప్రత్యేకం మరియు అమూల్యం అని త్రిష ఆనందంగా చెప్పింది. ఇక రెండవ ముద్దుపేరు 'ట్రాష్' విషయానికి వస్తే, ఇది వినడానికి కొంచెం వింతగా, నెగటివ్‌గా అనిపించినప్పటికీ దీని వెనుక ఉన్నది ప్యూర్ ఫ్రెండ్‌షిప్ మాత్రమే. కాలేజీ రోజుల్లో మరియు ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఉన్న త్రిష బెస్ట్ ఫ్రెండ్స్ అంతా కలిసి ఆమెను ముద్దుగా, కాస్త అల్లరిగా 'ట్రాష్' అని పిలవడం మొదలుపెట్టారట. త్రిష అనే పేరులోని అక్షరాల ఉచ్చారణను మార్చి, ప్రాస కోసం స్నేహితులు సరదాగా సృష్టించిన పేరే ఈ 'ట్రాష్'. కాలేజ్ ఫ్రెండ్స్ గ్యాదరింగ్ జరిగినప్పుడు ఇప్పటికీ ఆమెను అలాగే పిలుస్తూ ఆటపట్టిస్తుంటారని ఆమె నవ్వుతూ వెల్లడించింది. ప్రస్తుతం త్రిష ఇటు సినిమాల పరంగా, అటు పొలిటికల్ సర్కిల్స్ లోనూ సంచలనాల సెలబ్రిటీగా మారింది. విజయ్ దళపతి రాజకీయ ప్రయాణం ప్రారంభమైనప్పటి నుండి తమిళనాట త్రిష పేరు మరింత ఎక్కువగా మారుమోగుతోంది. స్క్రీన్ పై ఎంత బిజీగా ఉన్నప్పటికీ, తన తల్లికి తానెప్పుడూ చిన్న పిల్ల 'హనీ' మాత్రమేనని, తన పాత స్నేహితులకు అల్లరి 'ట్రాష్' మాత్రమేనని చెప్పడం త్రిషలోని సింప్లిసిటీకి నిదర్శనం. అభిమానులు సైతం ఈ స్టార్ హీరోయిన్ వెనుక ఉన్న ఈ క్యూట్ అండ్ ఫన్నీ హోమ్లీ నిక్‌నేమ్స్ విని మురిసిపోతున్నారు.

# సంజూ భాయ్.. కత్తి వేలాడుతోంది



వరల్డ్ కప్‌లో రాణించిన హీరోలకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వారిలో భరోసా నింపడం మా బాధ్యత. అలా చేయడం వల్ల రాబోయే టోర్నీల్లో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతారు. ప్రపంచ కప్ గెలిచిన ఆటగాళ్లకు టీ20 మ్యాచ్ ఎలా ఆడాలో తెలుసు - ఇదీ ఇంగ్లాండ్‌తో తొలి టీ20కు ముందు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు. అవును కొత్త సారథి శ్రేయస్ మాటల్లో కొంత నిజమూ ఉంది. ప్రపంచ కప్‌లో అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించిన ప్లేయర్లను పక్కన పెట్టడం సరైంది కాదు. కానీ, సదరు ఆటగాడికి వరుసగా అవకాశాలు ఇచ్చినా సద్వినియోగం చేసుకోకపోతే? ఏం చేయాలనే దానిపైనా ఓ స్పష్టత ఇస్తే బాగుండేది. మరోవైపు తనకు ఛాన్స్ ఎప్పుడు వస్తుందా? అని ఓ లిటిల్ ఛాంపియన్ కాచుకుని ఉన్నాడు. ఇప్పటికే అర్థమై ఉంటుందిగా ఇది ఎవరి గురించో? సింగిల్ డిజిట్‌కే పరిమితమై విమర్శలు ఎదుర్కొంటున్న సంజు శాంసన్ ఓ పక్క.. కేవలం 15 ఏళ్లకే హేమాహేమీల బౌలింగ్‌ను తుత్తునీయలు చేసిన వైభవ్ సూర్యవంశీ మరో వైపు పోటీలో ఉండటంతో మేనేజ్‌మెంట్‌కు తలనొప్పిగా మారిపోయింది.

**కొడితే అలా.. లేకపోతే ఇలా..**

టీమ్‌ఇండియా వరుసగా రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను నెగ్గడంలో సంజు శాంసన్‌దే కీలక పాత్ర అనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ అతడే. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. గత ప్రపంచ కప్‌లో వరుసగా హాఫ్ సెంచరీలు చేశాడు. ఒకదశలో ఇలాంటి టాలెంట్ ప్లేయర్‌ను ఎందుకు పక్కన పెట్టారనే విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మాత్రం వరుస మ్యాచుల్లో విఫలమైన అతడిని ఎందుకు ఇంకా ఉంచారు? అనే ప్రశ్నలు రావడం మొదలయ్యాయి. ఐర్లాండ్‌పై 5, 0.. ఇప్పుడు వర్షం కారణంగా మధ్యలోనే రద్దు అయిన ఇంగ్లాండ్‌పై తొలి టీ20లో కేవలం ఒక్క పరుగే చేశాడు. గతంలోనూ చాలా మంది విఫలమయ్యారు కదా.. అప్పుడెవరూ ఎందుకు మాట్లాడలేదు? అనే కామెంట్లు వస్తున్నాయి. ఇక్కడ సంజును పక్కన పెట్టమనడానికి అతడి మీద కోపం కాదు.. వైభవ్ అనే చిచ్చర పిడుగు ఆటను అంతర్జాతీయ వేదికపై చూద్దామనే అభిమానుల ఆకాంక్ష. అంతర్జాతీయ క్రికెట్ బరిలోకి దిగే అతిపిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా రికార్డు అతడి కోసం వేచి చూస్తోంది. మరోవైపు అతడు మాత్రం తన ఛాన్స్ ఎప్పుడు వస్తుందా? అని వెయిటింగ్ చేయాల్సిన పరిస్థితి. ఒకప్పుడు వరుసగా విఫలమైనా.. ఈసారి ఆడతాడులే అనే కాస్త కనికరం చూపేవాళ్లు. ఇటు మేనేజ్‌మెంట్ లేదా అటు అభిమానులైనా సరే మరో ఛాన్స్ ఇద్దామని భావించేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. పోటీ ఎక్కువైపోయింది. ఒకటీ లేదా రెండు మ్యాచుల్లో అంటే ఫర్వాలేదు కానీ.. అదే కొనసాగితే మాత్రం వేటు ఎదుర్కోక తప్పదు.

**కుర్రాడి ఆట కోసం వచ్చారు..**

ఐర్లాండ్‌తో భారత్ రెండు టీ20లు ఆడింది. బెల్‌ఫాస్ట్ వేదికగా ఈ మ్యాచ్‌లు జరిగాయి. ఆ కొద్దిపాటి స్టేడియం కూడా ఫుల్‌గా మారిపోయింది. దానికి కారణం వైభవ్ సూర్యవంశీ. ఐపీఎల్‌లో ఆ కుర్రాడి ఆటను ప్రపంచం మొత్తం చూసింది. తాము కూడా ప్రత్యక్షంగా చూద్దామని ఐర్లాండ్ అభిమానులు భావించారు. కానీ, టీమ్‌ఇండియా మాత్రం అవకాశం ఇవ్వలేదు. ఇప్పుడు ఇంగ్లాండ్‌లోనూ ఇదే పరిస్థితి. తొలి మ్యాచ్‌లోనూ చోటు కల్పించలేదు. డ్రెస్సింగ్ రూమ్ అలవాటు పడాలని చెబుతున్నా.. ఇలాంటి యువ డైనమేట్‌ను బరిలోకి దింపకపోతే ఎలా? అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఓపెనర్‌గా మూడు మ్యాచుల్లో విఫలమైన సంజు స్థానంలో వైభవ్‌కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లూ ఎక్కువయ్యాయి.

# ఆగస్టులో శ్రీలంక పర్యటనకు భారత్.. డేట్స్ ఫిక్స్



ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సీజన్ నడుస్తోంది. ఆగస్టులో శ్రీలంకతో భారత్ రెండు టెస్టుల సిరీస్‌ను ఆడనుంది. ఈ మేరకు శ్రీలంక క్రికెట్ బోర్డు రెండు టెస్టుల సిరీస్‌కు సంబంధించి తేదీలను విడుదల చేసింది. తొలి టెస్టుకు గాలె వేదిక కాగా.. రెండో మ్యాచ్‌కు కొలంబో వేదికగా నిలిచింది. ఉదయం 10 గంటల నుంచి ఆట ప్రారంభం కానుంది.

తొలి టెస్టు: ఆగస్టు 15-19, రెండో టెస్టు: ఆగస్టు 23-27

**అత్యంత కీలక సిరీస్..**

డబ్ల్యూటీసీ నాలుగో సీజన్ పాయింట్ల పట్టికలో భారత్ (48.15 శాతం) ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికి తొమ్మిది టెస్టులు ఆడిన టీమ్‌ఇండియా నాలుగింట్లో గెలిచి.. మరో నాలుగు మ్యాచుల్లో ఓడింది. టాప్-2లో ఉండే టీమ్‌లే ఫైనల్‌కు చేరుకుంటాయి. అలా భారత్ తొలి రెండు స్థానాల్లో నిలవాలంటే మాత్రం ఇప్పట్నుంచి ప్రతి సిరీస్ కీలకమే. శ్రీలంకను తక్కువగా అంచనా వేస్తే బోల్తాపడే ప్రమాదం లేకపోలేదు. 2017 తర్వాత భారత్ టెస్టుల కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. అప్పట్లో విరాట్ సారథ్యంలో భారత్ 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది.

# రంగారెడ్డిపై కరీంనగర్ డైమండ్స్ ఘన విజయం



టీజీ20 లీగ్ 2026లో ఆరంభంలో వరుసగా రెండు ఓటములు చవిచూసిన కరీంనగర్ డైమండ్స్ బలంగా పుంజుకుంటోంది. గురువారం రంగారెడ్డి రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కరీంనగర్ 58 పరుగుల తేడాతో గెలుపొందింది. వరుసగా మూడో విజయం సాధించిన ఆ జట్టు పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకొచ్చింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కరీంనగర్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. ఈ లక్ష్యఛేదనలో రంగారెడ్డి రైజర్స్ 172/9 స్కోరుకు పరిమితమైంది. ఆదిత్య జవ్వాజి (48; 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) టాప్ స్కోరర్. జ్ఞానప్రకాశ్ రెడ్డి (23), ఆరోన్ జార్జ్ (19), నితిన్ సాయి యాదవ్ (15) పరుగులు చేశారు. చివర్లో ఆర్యన్ కరియప్ప (30*; 20 బంతుల్లో) దూకుడుగా ఆడినా ప్రయోజనం లేకపోయింది.

కరీంనగర్ బౌలర్లలో నారాయణ తేజ 3, రత్లావత్ దినేశ్ 2, శుభమ్ శర్మ 2, ఆశిశ్ శ్రీవాత్సవ, సతీశ్ కుమార్ ఒక్కో పడగొట్టారు. ఐదు మ్యాచ్‌ల్లో రంగారెడ్డికి ఇది రెండో ఓటమి. తొలుత కరీంనగర్ బ్యాటర్లలో రాహుల్ రాదేశ్ (72; 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు), ఎఖ సింహ (60; 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకాలతో మెరిశారు. ఈ జోడీ మూడో వికెట్‌కు 123 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. ఓపెనర్లు సాత్విక్ రెడ్డి (24; 13 బంతుల్లో), తన్మన్ అగర్వాల్ (29; 16 బంతుల్లో) ఫర్వాలేదనిపించారు. చందన్ సహాని (19), శుభమ్ శర్మ (17*) పరుగులు చేశారు. రంగారెడ్డి బౌలర్లలో తనయ్ జద్దూ 2, నితిన్ సాయి యాదవ్, తనయ్ త్యాగరాజన్ చెరో వికెట్ తీశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com